VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

701274

# విశాలాంధ్ర

* 6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203A

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

| | ఏజంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం ... | 28 00 ... | 30 00 |
| ఆరు మాసాలు ... | 14 00 ... | 15 00 |
| మూడు మాసాలు ... | 7 00 ... | 7 75 |
| ఒక మాసం ... | 2 40 ... | 2 60 |

సంపుటి 12 | విజయవాడ • 7 నవంబరు 1962 • బుధవారం | సంచిక 206

మా స్టాకిస్టులుగా ఉండుటకు మీకిష్టమేనా?

# 'రక్షణసంఘాల్లో కమ్యూనిస్టులప్రవేశంపై ఎట్టిఆదేశమూలేదు'

## రాష్ట్రప్రభుత్వాలే ఆ విషయమై నిర్ణయించుకుంటాయని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వెల్లడి

## పంజాబ్ కమ్యూనిస్టు శాసన సభ్యుల అరెస్టు ఉదంతం

### డిప్యూటీ కమిషనర్ పాతకక్ష ఫలితమని శాసనసభలో వెల్లడి

చండీఘర్, నవంబరు 6

కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ హరదిత్‌సింగ్ భట్టార్, భాన్‌సింగ్ భౌరాలను ఇటీవల అరెస్టు చేసిన ఉదంతంపై నేడు పంజాబు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ షమ్‌షేర్‌సింగ్ జోష్ ఒక వాయిదా తీర్మానం ప్రతిపాదించారు.

శ్రీ జోష్ మాట్లాడుతూ, శాసన సభ గత సమావేశంలో ఈ అరెస్టయిన సభ్యులిద్దరూ సంగ్రూర్ డిప్యూటీ కమిషనర్‌ను విమర్శించారనీ, ఆ కమిషనర్ కక్షతో ఈ విధంగా అరెస్టు చేశారనీ అన్నారు.

హోమ్ శాఖామంత్రి శ్రీ మోహన్‌లాల్ మాట్లాడుతూ, ఈ ఇద్దరు శాసన సభ్యులు దేశరక్షణచట్టం మూడవ సెక్షన్ క్రింద అరెస్టు చేయబడినారనీ, ఈ అరెస్టుల విషయమై డిప్యూటీ కమిషనర్ వద్దనుండి అరెస్టుకుగల కారణాలపైపూర్తిసమాచారం తెప్పించుతున్నామనీ అన్నారు. ఆ నివేదిక చూసిన పిమ్మటఅరెస్టులకు ఆధారంలేదనితోస్తే, ఈ శాసనసభ్యులు విడుదల చేయబడతారని అన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేసినందున వాయిదా తీర్మానాన్ని స్పీకరు తోసివేశారు.

తనకు అందిన సమాచారాన్ని బట్టి శాసనసభలోని ఒకరు కమ్యూనిస్టు సభ్యుడు మఖన్‌సింగ్ తివిఖ కూడా దేశరక్షణచట్టం క్రింద అరెస్టయ్యాడని స్పీకరు తెలియజేశారు.

## సింహళ ప్రధానికి ఫెడరల్ పార్టీ నాయకుని విజ్ఞప్తి

కొలంబో, నవంబరు 6

ఈ కష్టపరిస్థితిలో భారతదేశానికి సింహళ దేశపు సంపూర్ణ సహకారాన్ని ప్రకటించవలసింది గా కోరుతూ సింహళంలోని ఫెడరల్ పార్టీ నాయకుడు చెంగలరాయన్, ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేకి ఒక టెలిగ్రాం పంపారు.

భారతదేశం పట్ల సింహళ ప్రజల సానుభూతిని తెలుపుతూ బటికాలోవలో జరిగిన తీర్మానాన్ని ఈ నుంచి టెలిగ్రాం ద్వారా భారత ప్రధాని నెహ్రూకు అందజేశారు.

అనాదిగా తన మిత్రదేశంగా ఉంటూ, ప్రపంచంలో శాంతి సంరక్షణకు తోడ్పడుతూ ఉన్న, మంచి కొనసాగుతున్నయిన భారతదేశంపై చైనా దురాక్రమణకు ఒడిగట్టడం పెద్ద తప్పిదమని సింహళ అధికారపార్టీ అయిన శ్రీలంకా ఫ్రీడమ్ పార్టీ సభ్యుడూ, పార్లమెంటు సభ్యుడూ అయిన విలియమ్ ఫెర్నాండో పేర్కొన్నారు. ప్రపంచమంతా ఆ నిర్ణయాన్ని సరిహద్దు తగాదాకు పరిష్కారాన్ని అన్వేషించేందుకు బదులుగా బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు భారతదేశానికి ఆయుధాలు పంపి ఉండకూడదనిపించింది కాదని కూడా ఆయన అన్నారు.

## వాలాంగ్ పరిస్థితిపై చైనాపత్రికలు

పెకింగ్, నవంబరు 6

సరిహద్దు ఈశాన్య మండలంలోని వాలాంగ్ ప్రాంతంలో అక్టోబరు 28వ తేదీనుండి భారతసైనికులు వరుసగా కాల్పులుజరుపుతున్నట్లు పెకింగ్‌లోని పత్రికలు ప్రకటించాయి. చైనా సరిహద్దువెనుక ప్రాంతాలపైకి భారత విమానాలు దూరబడి గస్తీ చర్యలు సాగించాయనికూడా ఆరోపించింది.

## కాంగోలోని భారత సేనలు

విరాసి, నవంబరు 6

కాంగోలోనూ, విశ్వఅరబ్బుబ్రిగేడ్, ఇజ్రాయిల్ దేశాల మధ్య గాజా ప్రాంతంలోనూ, ఐరాస సైన్యంలో భాగంగా పనిచేస్తున్న తన సైనిక దళాలను సరిహద్దు యుద్ధం అవసరాల కోసం ఉపసంహరించుకొనే ఉద్దేశం భారత ప్రభుత్వానికిలేదని, ఐరాస కార్యదర్శి కార్యాలయాధికారి ఒకరు తెలిపారు. ఈ రెండు రంగాలనుండి భారతదేశం తన సైనిక దళాలను ఉపసంహరించుకుంటున్నదని వెలువడిన వదంతులు నిజం కావనిఆయనఅన్నారు.

## భారతదేశానికి చైనా నిరసన

### చైనా బ్యాంకు జప్తువిషయమై

పెకింగ్, నవంబరు 5

భారతదేశంలోని చైనా బ్యాంకు కలకత్తాశాఖనూ, బొంబాయి ఏజన్సీనీ మూసివేసి, స్వాధీనం చేసుకున్నందుకు చైనా ప్రభుత్వం తన తీవ్ర నిరసనను భారత ప్రభుత్వానికి తెలియజేసిందని సిన్‌హువా వార్తా సంస్థ' ప్రకటించింది.

పెకింగ్‌లోని భారత తాత్కాలిక దౌత్యాధికారి అయిన పి కె బెనర్జీని విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించి, ఈ నిరసనను అందజేశారనీ, తగిన నష్టపరిహారాన్ని కోరే అధికారాన్ని చైనా ప్రభుత్వం ఉంచుకుంటున్నదనీ, ఈ 'వార్తాసంస్థ' తెలిపింది.

## కమ్యూనిస్టులు 'దేశద్రోహు'లనే అభిప్రాయంతోవ్యవహరించక వేచి చూడవలసి ఉంటుందని కూడా ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 6

"కమ్యూనిస్టులు దేశద్రోహులనే అభిప్రాయంతో మనం వ్యవహరించరాదు వేచిచూద్దాం ఎవరినీ బండించాలని మాకు లేదు" అని ఢిల్లీలో జాతీయాభివృద్ధి సమితి సమావేశంలో పాల్గొని నేడిక్కడికి తిరిగి వచ్చిన ప్రదేశ్ ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

దేశరక్షణకై ఏర్పాటు చేస్తున్న పౌరసంఘాలలో కమ్యూనిస్టులను చేర్చుకొనే విషయం ప్రస్తావిస్తూ, "ఈ వ్యవహారం మేమిక్కడ నిర్ణయించవలసిందే కేంద్రం మాకు ఎట్టి ఆదేశమూ ఇవ్వలేదు" అని అన్నారు.

దేశ రక్షణ నిధికి వనూళ్లు పౌర రక్షణ కమిటీ ద్వారా, ఆ కమిటీ నియమించిన సంఘాలద్వారా మాత్రమే జరగాలని ఢిల్లీ సమావేశంలో నిర్ణయించారని ముఖ్యమంత్రి వెల్లడించారు

సరిహద్దులో యుద్ధ పరిస్థితిని గురించిప్రస్తావిస్తూ, ఇక శీతాకాలం ప్రారంభం కానున్నది కాబట్టి తమ స్థానాలను మెరుగు పరచుకొనేందుకు ఆడపదడపా ప్రయత్నాలు జరగడం తప్ప పెద్ద ఎత్తున పోరాటం జరగదని అన్నారు. వచ్చే మార్చివరకు పరిస్థితి ఇలాగే వుంటుందన్నారు.

### చైనావారు జనాన్ని పెద్దఎత్తున చంపారనే వార్త నిజంకాదు

చైనావారు మన సైనికులను, ప్రజలను పెద్దయెత్తున చంపివేస్తున్నారనే వుకాయలు నిజం కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

చైనావారి యుద్ధకాండమొదలైన వారి గత ముప్పై సంవత్సరాల చరిత్రే కారణమన్నారు ఈ ముప్పై సంవత్సరాలుగా వారు యెవరితోనో ఒకరితో పోరాడుతూనే వున్నారని అన్నారు.

ప్రస్తుతం ప్రజాళికలో కోతివుండదనీ, పోతే వివిధపథకాల కోటాయింపులలో కొన్ని సర్దుబాట్లు జరగవచ్చునీ అన్నారు. బహుళ భవన నిర్మాణంక్రింద, ఇటువంటి ఇతరపద్దుల క్రింద పెట్టే ఖర్చులో కొంత కోత వుంటుందన్నారు.

రక్షణనిధి వనూళ్లను గురించి

(ముగింపు 6 వ పేజీలో)

## దేశరక్షణకై సర్వసమీకరణ: జాతీయాభివృద్ధి సమితినిర్ణయం

### దొంగనిల్వలు, అధికలాభాలు అరికట్టడానికి కృతనిశ్చయం

న్యూఢిల్లీ, నవంబరు 6

జాతీయ అభివృద్ధి సమితి సమావేశానికి హాజరైన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చైనా దురాక్రమణ నుండి దేశాన్ని కాపాడేందుకు తమ తమ రాష్ట్రాలు సర్వశక్తుల సమీకరణకు కృషిచేయగలవని నేడు ప్రకటన తీసుకొన్నారు

రెండు రోజులుగా ఇక్కడి జరుగుతున్న జాతీయ అభివృద్ధి సమితి సమావేశం శనివారంతో ముగిసింది

విధానాలను రూపొందించే విషయంలో దేశంలో కిల్లా ఉన్నతమైన సంస్థగా వున్న ఈ సమితి ఈ క్రింది విధంగా ప్రకటన చేసింది

"మన రాజ్యాంగంలో ఆమోదించిన ప్రజాతంత్ర జీవితవిధానాన్ని కాపాడుకొనేందుకూ, మన స్వాతంత్ర్యాన్ని, ప్రతిష్ఠను రక్షించుకొనేందుకు మనం పోరాడుతున్నాం మన లక్ష్యంలోగల న్యాయంపట్ల పరిపూర్ణమైన విశ్వాసంతో మన మాతృభూమిని సంరక్షించుకొనేందుకు మేము అంకితమవుతున్నాం"

తమ రాష్ట్రాల్లోగల మన మన్వ్యత్మిక, తితిక్ష బలాన్ని యావత్తూ దేశ సమగ్రతను కాపాడేందుకు వెచ్చించాలనుకుంటున్నామని ముఖ్యమంత్రులు ప్రతిజ్ఞ తీసుకొన్నారు

ప్రజలకు కావలసిన ఆహార పదార్థాలు, ఇతర జీవితావసర వస్తువుల విషయంలో నేడున్న పరిస్థితిని గురించి సమితి సమీక్షించి, దొంగనిల్వలను, అధికలాభాలను అరికట్టడానికి, అత్యావసరవస్తువుల ధరలు పెరగకుండా జాగ్రత్త తీసుకోడానికి తమ కృతనిశ్చయాన్ని వెల్లడించారు.

వస్తువుల సరఫరా విషయంలో సహకార సంస్థలు అభివృద్ధి పరచాలని కూడా నిశ్చయించారు

నిత్యావసర వస్తువుల ధరలను పెరగకుండా చర్యలు తీసుకోడానికి ప్రణాళికా సంఘం చేసిన ప్రతిపాదనలు సమితి ధృవపరచింది ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం యింతకుముందే అంగీకరించింది

జాతీయాభివృద్ధి ఇంకా ఈ దిగువ నిర్ణయాలు చేసింది

విద్యారంగంలో పొదుపు చేయడానికి వీలుగా ప్రాథమికస్కూళ్ళలో 1, 2 తరగతులు రెండు షిఫ్టులలో నడపాలి సెకండరీ స్కూళ్ళలో శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం బోధించడానికి ఎక్కువ సౌకర్యాలు కల్గించాలి.

కీలకమార్గాలు, ట్రంక్ రోడ్లను కట్టుదిట్టం చేసాక కొత్తగా రోడ్లు వేసే కార్యక్రమాన్ని, విస్తరించే కార్యక్రమాన్ని వాయిదావేస్తారు. కొత్తగా తీసుకొనే ఆరోగ్య పథకాలన్నీ జాతీయ అవసర పరిస్థితితో ముడిపెడతారు.

వనరుల సేకరణ, పొదుపు, ధృవపరుచుకొనుట పెంచడం, సమాజవికాస కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను నూతన అవసరాలకనుగుణంగా మార్చడం, చిన్న పరిశ్రమల ద్వారా ఉత్పత్తిని పెంచడం మున్నగు కార్యక్రమాలను చేపట్టాలి.

చైనా దురాక్రమణ గురించి జాతీయాభివృద్ధి సమితి ఈ విధంగా ప్రకటించింది

"మన మాతృభూమిని చరిత్రలో చైనా దురాక్రమణ ఒకమూలమలుపు ఈ దురాక్రమణ నిర్మూలనకు ఎట్టి త్యాగమైనా సరే, ఎట్టి కృషినైనా సరే చేయడానికి సంసిద్ధంగా ఉన్నాం

"భారతదేశం ఎల్లప్పుడూ ప్రపంచ ప్రజలపట్ల శాంతి, స్నేహ వైఖరులనే అవలంబిస్తూ వచ్చింది కాని చైనా హింస, దురాక్రమణ విధానాన్ని అవలంబించింది. ఈ సవాలును ఎదుర్కొడానికిమహత్తర కృషిని సాగించాలని నేడు భారత ప్రజలు కోరుతున్నారు

ప్రజలలో వ్యక్తమైన సహకారం, సహాయం అత్యద్భుతంగా ఉన్నాయి యుద్ధరంగంలో సైనికులు, సైనికోద్యోగులు అతిక్లిష్ట పరిస్థితుల్లో అప్రతిహతమైన ధైర్య సాహసాలను ప్రదర్శించు చున్నారు. దురాక్రమణదారుడు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ, తాము తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ వీరోచితంగా పోరాడుతున్నారు. పోరాటరంగంలో ఉన్న మన సైనికులకు, దేశంలో అధికోత్పత్తి ద్వారా మద్దతు యివ్వాలి పొలాల్లో, ఫ్యాక్టరీలలో ఉత్పత్తిని అధికం చేయాలి.

## చైనాపై కేరళ ట్రేడ్ యూనియన్ బండన

### సమ్మెలు మాని ఉత్పత్తి పెంచాలని కార్మికులకు విజ్ఞప్తి

తిరువనంతపురం, నవంబరు 6

భారతదేశంమీద చైనాదురాక్రమణ జరుపడం ప్రపంచ శాంతికీ, సోషలిజానికీ, ప్రపంచ శాంతికీ, ప్రజాస్వామ్యానికీ చావుదెబ్బవంటిదని చెబుతూ, ఎఐటియుసికి అనుబంధమైన కేరళ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యవర్గం ఎర్నాకుళంలో గత శుక్రవారంనాడు సమావేశమై తీర్మానించింది

సెప్టెంబరు 8వ తేదీనాటి స్థానాలకు చైనా బలాలను ఉపసంహరించాలని డిమాండు చేసింది ప్రభుత్వానికి కార్మికులంతా తోడ్పడాలని విజ్ఞప్తి చేసింది.

కార్మికులు కనీసం ఒక్కరోజు వేతనాన్నైనా రక్షణనిధికి విరాళం ఇవ్వాలని కోరింది ప్రధాన పరిశ్రమలలోని కార్మికులు నెలకు కనీసం ఒక ఆదివారమైనా పని చేసి, సగం జీతాన్ని రక్షణనిధికి ఇవ్వాలని చెప్పింది అలా అదనంగా పని చేయించిన దినాలలో వచ్చిన లాభాలలో యజమానులు సగం రక్షణనిధికి ఇవ్వాలని కోరింది

సమ్మెలు మానివేసి ఉత్పత్తిని హెచ్చించాలని కార్మికులకు విజ్ఞప్తి చేసింది

గ్రామాలలో విజిలెన్సు సంఘాలు పెట్టాలనీ, కార్మికులకు సహకారదుకాణాలు తెరవాలని కోరింది

ఉత్పత్తి కుంటుపడకుండా వుండడానికి అనేక సూచనలు చేసింది

## భారతదేశానికి కెనడా విమానాలు

అట్టావా, నవంబరు 5

భారతదేశానికి కెనడా సైనిక సహాయంలో భాగంగా ఆరు డకోటా విమానాలను పంపడానికి నిశ్చయించినట్లు కెనడా ప్రధాని జాన్ డిఫెన్‌బేకర్ నేడు ప్రకటించారు ఈ విమానాల రవాణా రేపటినుండి ప్రారంభమవుతుందన్నారు.

## పాక్ వైఖరిపై బర్మా పత్రిక విమర్శ

రంగూన్, నవంబరు 5

చైనా దురాక్రమణ నెదుర్కొంటున్న భారతదేశం పట్ల పాక్ ప్రభుత్వ వైఖరిని రంగూన్‌లోని ముఖ్య ఇంగ్లీషు పత్రిక 'నేషనల్' నేడు విమర్శించింది పాక్ వైఖరి చాల విచారకరమని ఆపత్రిక అన్నది

నెదర్లాండ్స్ రాణి నేడు ఢిల్లీనుండి బొంబాయి చేరుకున్నది

## నవంబరు 8వ తేదీ పార్లమెంటు సమావేశం

### చైనా దురాక్రమణను తుదికంటా ప్రతిఘటిస్తామని ప్రధాని నెహ్రూతీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 6

ఎంత దీర్ఘకాలం అయినప్పటికీ, ఎంత కష్ట భరితమైనప్పటికీ భారత భూమినుండి చైనా దురాక్రమణదారులను వెళ్ళగొట్టడానికి భారత ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని పార్లమెంటు ఉభయసభల సమావేశం తొలిరోజు నవంబరు 8వ తేదీన ఒక తీర్మానాన్ని ప్రధాని నెహ్రూ ప్రతిపాదిస్తారు

కేంద్ర హోం శాఖా మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇది రక్షణ రాజ్య సభలో మరో తీర్మానాన్ని ప్రవేశపెడతారు. అక్టోబరు 26 తేదీన రాష్ట్రపతి దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు జారీచేసిన ప్రకటనను ఈ తీర్మానాన్ని పార్లమెంటు ఉభయ సభలవారు చర్చిస్తారు.

భారతదేశం చైనాపట్ల సద్భావనా సన్నిహితం చూపుతూవస్తే అందుకు ప్రతిఫలంగా పెద్దయెత్తున సైన్యాలను సమకూర్చుకొని భారత భూభాగంపై దండయాత్రచేసి, భారతదేశానికి ద్రోహం చేసింది ఈ విపత్తు నెదుర్కొడానికి భారత ప్రజలందరిలోనూ ఉద్భవించిన బ్రహ్మాండమైన జాతీయ బలంతో జేజే లర్పిస్తున్నాం దేశంలోని వనరులన్నింటినీ సమీకరిస్తామని అన్ని తరగతుల ప్రజలు ముందుకు వస్తున్నందుకు కూడా అభినందిస్తున్నాం మన దేశ సరిహద్దులను రక్షించడానికి పరాక్రమంతో పోరాడుతున్న సైనికులను అభినందిస్తున్నాం" అని తీర్మానంలో తెలియజేశారు.

అనేక మిత్రదేశాలు ఈ క్లిష్టపరిస్థితిలో సహాయం చేసినందుకు కూడా భారతదేశం తన కృతజ్ఞత తెలియజేస్తుందని తెలియజేశారు.

చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా బొంబాయిలో జాతీయ యువజనసంఘం నేడు ఒకటి ఏర్పడింది

## కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 5

పార్లమెంటు ఈ నెల 8వ తేదీన సమావేశమయ్యే ముందు 7వ తేదీన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతుంది. సభ్యులు దేశరక్షణ గురించి చేసిన కొన్ని సూచనలపై చర్చ జరుగుతుంది ప్రధాని నెహ్రూ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

## నైజాం కుటుంబీకుల్లు విరాళం మొత్తం రు. 3 లక్షలు

హైదరాబాద్, నవంబరు 5

నైజాంనవాబు, ఆయన కుటుంబీకులు ఇంతవరకు దేశరక్షణనిధికి రు. 3 లక్షల వరకు యిచ్చారు ఇందులో నైజాం 1 లక్ష వరకు యిచ్చాడు

## విశాలాంధ్ర సిబ్బంది విరాళం

విజయవాడ, నవంబరు 6

ప్రధానినెహ్రూఅధ్యక్షతను ఏర్పడ్డ జాతీయ రక్షణనిధికి విశాలాంధ్ర పత్రికా కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది తమతోలి జీతంగా నేడు రు. 51 లు ఎంపారు.

## సరిహద్దు రాష్ట్రాలలో ప్రజలకు తుపాకీ తరిఫీదు: ముఖ్యమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 5

బీహారు, పంజాబు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాలు, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలలోని సరిహద్దు ప్రాంతాలలోని దృఢకాయుల కందరికీ,రక్షణసరాలకోసం రైఫిళ్లు ఉపయోగించడంలో తరిఫీదు ఇవ్వాలని నిశ్చయించారు

నేడు కేంద్రహోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన అత్యవసర పరిస్థితిలో సైన్యాలకు తోడ్పాటుగా పౌరపాలనను ఎలా వ్యవస్థీకరించడం అనే విషయం ఈ సమావేశం చర్చించింది

ఈ సమావేశానికి అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రులూ, కాశ్మీరు ప్రధాని హాజరయ్యారు. సమావేశం హోంమంత్రి ఇంట్లో జరిగింది

పౌరరక్షణ పథకాన్ని అస్సాం, బీహారు, పంజాబు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కాశ్మీరు రాష్ట్రాలలో వెంటనే అమలు జరపాలని నిర్ణయించారు.

విమానదాడులనుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు (పథకు చికిత్స, తుపాకులు ప్రయోగించడం మొదలుగువాటిలో ప్రజలకు శిక్షణ యివ్వడం ఈ పథకంలోని ముఖ్యాంశాలు

సరిహద్దు ప్రాంతాలలో రక్షణ కమిటీలు కూడా ఏర్పాటుచేస్తారు

అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడంలో ప్రజలు సమీకరించడానికి లుగా ముఖ్యమంత్రులు పత్రికా సంపాదకులతోను, విశిష్టులతోను సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకోవాలని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు.

చైనా దురాక్రమణ విషయంలో కమ్యూనిస్టుపార్టీ వైఖరినిగురించి కూడా ఈ సమావేశం చర్చించినదని తెలుస్తున్నది

హోంగార్డుల సంఖ్యను పెంచే విషయంకూడా చర్చించారు మూడు రాష్ట్రాలలోతప్ప మిగతా అన్నిరాష్ట్రాలలో హోంగార్డు దళాలను ఏర్పాటు చేశారు.

ప్రతిరాష్ట్రంలోను ఒక పౌరరక్షణ డైరెక్టరును నియమించాలని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాలను సమన్వయం చేయడానికి కేంద్ర ప్రభుత్వము డైరెక్టరు జనరల్‌ను నియమిస్తుంది

రాష్ట్రంలో దేశభద్రతకు తీసుకోవలసిన చర్యలను గూర్చి కూడ సమావేశం చర్చించింది.

ఈ విషయంలో కేంద్రం ఇది వరకే కొన్ని ఆదేశాలు పంపింది విచ్ఛిన్నకర చర్యలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చికూడా కేంద్రం రాష్ట్రాలకు సూచనలు చేసింది

అక్టోబరు 26 న రాష్ట్రపతి జారీచేసిన అత్యవసర పరిస్థితి ప్రకటనక్రింద నిబంధనలను ఒకటి రెండురోజుల్లో ప్రకటిస్తామని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ముఖ్యమంత్రులకు తెలియజేశారు.

## దేశరక్షణకు కార్మిక స్త్రీల ఉత్సాహం

హైద్రాబాద్, నవంబరు 6

నాగార్జునసాగర్ ఛీఫ్ ఇంజనీయర్ శ్రీ జపరాలీ యిచ్చిన పిలుపు నందుకొని, ఇక్కడ కొందరు కార్మిక స్త్రీలు విన్న తమవద్దనున్న కొద్దిపాటి బంగారపు వస్తువులను దేశరక్షణనిధికి విరాళంగా యిచ్చారు

## దొంగనిల్వలు

(తూమపాడ ఆదారం)

### పొగత్రాగేవారి సందేహము!

అన్ని సమయాలందునూ మీరు నిరాటంకంగా ధూమపానం చేయుటకు వీలుండదు ఉదాహరణకు, రోగి గదిలో రోగనిముక్తుడై కోలుకుంటున్న రోగి ధూమపానం చేయుచుండినే మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును ఆధ్యాత్మికమైనవి, కర్మక్రియలు యదా విధిగా జరిపేసమయాలందు ధూమపాన నిషేధం అత్యుత్తమం

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇది చివరి దమ్ము వరకూ మంచిది

ప్రత్యేక సంప్రదింపు కర్తలు,
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేటు లిమిటెడ్
కొంతాలు 58.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

Greens Advtg.

# విశాలాంధ్ర

## నివారణ చర్యలు

ఇటీవల కురిసిన వర్షాల ఫలితంగా, విశాఖ జిల్లాలోని శారదానది పొంగి విపరీతమైన నష్టం జరిగినట్లు తెలుస్తున్నది. 50 వేల ఎకరాలలో పరిపంట దెబ్బతిన్నదనీ, అనేక గ్రామాలు నేటికీ నీటిలోమునిగి ఉన్నవనీ, మొత్తం నష్టం సుమారు, 2 కోట్ల వరకూ ఉండవచ్చుననీ ఆ ప్రాంతాలలో పర్యటించిన శాసన సభ్యులు ప్రకటనలు చేశారు.

శారదానదిపై ఒక ఆనకట్ట నిర్మించాలని ఎంతకాలంగానో ఆందోళన జరుగుతున్నది. ఇట్టి ఆనకట్ట లేని ఫలితంగా, 1958 లో బ్రహ్మాండమైన వరదలు వచ్చి ఆనకాపల్లి పట్టణానికి పెద్ద నష్టం కలిగింది. ఆ పిమ్మట ఆనకాపల్లి పమిపంలో నదిగట్లు దృఢతరం చేసినందున ఈసారి ఆనకాపలి పట్టణానికైతే ప్రమాదంజరగలేదు గాని దిగువ వున్న గ్రామాలకు విపరీతంగా నష్టం జరిగింది కనుకనే జరిగిన నష్టాన్ని గురించి బాహ్య ప్రపంచానికి తెలియటంలోనూ ఇంత ఆలస్యం జరిగింది

వరదల ఫలితంగా పంటనష్టం కావడమేకాక, ఇళ్ళు కూలిపోయి పశుగ్రాసం నష్టపడి, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కలరావ్యాధి సోకే ప్రమాదమూ ఉన్నది. అధికార, అనధికార పరులు ఏవో కొంత సహాయ కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అవి ఏమాత్రమూ చాలకున్నవి కనుకనే తక్షణ చర్యగా వరద నివారణ కృషికి 1 లక్ష రూపాల ధనం మంజూరు చేయాలనీ, ఇసుక మేటలు తీయించుటకు బుల్‌డోజర్లు పంపి, ఇళ్లు కూలిపోయిన వారికి వెదురు, కమ్మ మొదలైనవి ఉచితంగాఇచ్చి, ఇతర అన్నివిధాల సహాయపడాలనీ స్థానిక శాసన సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు

ప్రభుత్వం వెంటనే కదిలి ఈ తక్షణ నివారణ చర్యలను తీసుకోవాలనీ, శాశ్వత పథకంగా, శారదా నదిపై ప్రాజెక్టు నిర్మాణ సమస్యను పరిశీలించాలనీ కోరుతున్నాము.

రాష్ట్రంలో ఇటీవల వర్షాలు హెచ్చుగాకురిసి, పెక్కు ప్రాంతాలలో కలరావ్యాధి వ్యాపించింది విజయవాడ గుంటూరువంటి ముఖ్యపట్టణాలలో అధికారులు తీసుకున్న సమర్థవంతమైన చర్యల ఫలితంగా కలరా అదుపులోకి వచ్చినా, పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం, తణుకు పెనుగొండ ప్రాంతాలలో తీవ్రంగా ఉన్నట్లు వార్తలు తెలియజేస్తున్నవి. ఒక్క నర్సాపురంలో 60 మందికి కలరా సోకగా, 40 మందికి పైగా మరణించారంటే వ్యాధి ఎంత తీవ్రరూపంలో ఉన్నదో స్పష్టమవుతుంది

రాష్ట్ర రాజధానికి దూరంగా ఉన్న జిల్లాలలోనూ, మారుమూల ప్రాంతాలలోనూ వరదలు, కలరా వంటి అంటువ్యాధులు వచ్చి జరిగే నష్టం అధికారుల దృష్టికి రావటానికి ఎంతోకాలం పట్టటం, తీరా అవి దృష్టిలోకి వచ్చిన తరువాతకూడా అధికారులు నివారణ చర్యలు తీసుకోవటంలో విపరీతమైన జాప్యం జరగటం మామూలు అయిపోయినదనీ, జాప్యం వదలి ప్రభుత్వం వెంటనే నివారణచర్యలకు ఉపక్రమించటం అవసరం.

దేశం నేడొక అత్యవసరపరిస్థితి నెదుర్కొంటున్నది చైనా దురాక్రమణ నెదుర్కొనే ప్రధాన లక్ష్యంతో యీవన్నంది ప్రజాస్వామికతులోతున్నారు మామూలు సమయంలో ప్రభుత్వ వరాలలో వ్యక్తమయ్యే జాప్యం, మందకొండితనం, బురాక్రటిక్ ధోరణి, ఈ సమయంలో పూర్తిగా అంతం కావాలి ఈ గుర్తింపు మార్పు, నిత్య వ్యవహారాలన్నిటిలోనూ ప్రస్ఫుటం కావాలి వరద నివారణ కలరా నిరోధక చర్యలవంటి అత్యవసర కార్యక్రమాలలోనైతం ఇది వ్యక్తం కావాలి ప్రభుత్వ వరాలు అదృష్టికి కదలి, నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

45 వ వార్షికోత్సవం :

# సోవియట్ సోషలిస్టు మహావిప్లవం

## కమ్యూనిస్టు సమాజనిర్మాణానికి సోవియట్ ప్రజల అప్రతిహత పురోగమనం

"అకుంఠిత సేవానిరతితో సోవియట్ ప్రజలు వెచ్చించిన శ్రమ ఫలితంగా, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత, ఆచరణ రంగాలలో సాగించిన కార్యకలాపాల ఫలితంగా ప్రపంచంలో ఒక సోషలిస్టు సమాజం ఉంటున్నది ఇదొక వాస్తవం; ఆచరణలో పరీక్షించబడిన సోషలిస్టు నిర్మాణపు శాస్త్రం ఇది సోషలిజానికి ఒక ఉన్నత పథం నిర్మితమైంది ఇప్పటికే దానివెంట అనేక జాతుల ప్రజలు పురోగమిస్తున్నారు; ఇప్పుడు కాకపోతే మరికొంత కాలానికైనా ప్రజలందరూ దానినే అనుసరించగలరు" —సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంనుండి

సోవియట్ రాజ్య స్థాపన గురించి స్మోల్నీ ప్రాసాదంలో వ్లాడిమిర్ ఇల్యిచ్ లెనిన్ ప్రకటించి ఇప్పటికి దాదాపు 16,500 రోజులు గడిచాయి. ఇందులో ప్రతిరోజూ ఏదో ఒక క్రొత్త కార్యం సాధించబడుతూనే వుంది.

1917 అక్టోబరులో పెట్టుబడులపాలనను కూలిచేసిన తర్వాతి లెనిన్ పార్టీ నాయకత్వాన రష్యా కార్మికులు, కర్షకులు సోషలిజం నిర్మాణ పథంలో పయనించసాగారు. మహాపురుషులు నడిచిన మార్గం అది ఇతర దేశాలలో పోల్చి చూస్తే అదొక పెనుకబడిన దేశం, పైగా యుద్ధంతో సర్వనాశనానికి గురైంది అట్టడుగుట విప్లవం జయించింది. మానవ చరిత్రలో ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాణానికి సోవియట్ ప్రజలుపూనుకొన్నారు. అనేక సంవత్సరాలపాటు అధికాంశం శ్రామిక ప్రజలదే అయిన దేశం సోవియట్ దేశం ఒక్కటే. దీనివల్లనే ప్రపంచంలో మరే ఇతర ప్రజలు అనుభవించజాలని ప్రత్యేక కష్టాలు సోవియట్ ప్రజలు అనుభవించవలసి వచ్చింది.

నూతన సమాజ నిర్మాణాన్ని దేశంలోపలా వెలుపలాకూడ అసంఖ్యాకమైన శత్రువులు ప్రతిఘటించడం పూనుకొన్నారు. రెండుసార్లు సామ్రాజ్యవాదులు సోవియట్ దేశంమీద పెద్దయెత్తున యుద్ధాలు నడిపారు. గత ప్రపంచ మహాయుద్ధంలోనే 1700 పట్టణాలలో 70 వేలకుపైగా గ్రామాలు 1135 పారిశ్రామికములు నాశనమయ్యాయి. 98 వేల సమష్టి వ్యవసాయక్షేత్రాలు తుడుచుకుపోయాయి, దాదాపు రెండు కోట్ల 70 లక్షల మంది నిర్వాసితులైనారు.

ఆ యుద్ధంలో చరిత్రాత్మకమైన విజయం సాధించిన సోవియట్ ప్రజలు, లెనినిస్టుపార్టీ మార్గదర్శకత్వం క్రింద సోషలిజం, కమ్యూనిజం నిర్మాణంలో సరికొత్త విజయాలను సాధించ మొదలు పెట్టారు

### అధిగమించడమా? వినాశనమా?

"అభివృద్ధి చెందిన దేశాలతో అందుకొని, అర్థికంగాకూడ అధిగమించడం లేదా నాశనంకావడం

"సకల శక్తులతో ముందుకు పోవడమో లేక నాశనం కావడమో, ఇదే చరిత్ర మన ముందు ఉంచుతున్న సమస్య"

—వి. ఐ. లెనిన్.

1917 నవంబరుమాసంలో వి ఐ లెనిన్ చేసిన ఈ ప్రతిపాదన అక్టోబరు మహావిప్లవానికి ముందున్న రష్యా స్థితిని సర్గా చిత్రీకరించింది ఆ నాటికే ప్రధానమైన పెట్టుబడిదారీ దేశాలలో చిట్టచివరనున్న ఈ దేశంలో, సామ్రాజ్యవాద యుద్ధం జాతీయ ఆర్థిక వ్యవస్థను శాశనంచేసి వదిలింది 1913 లోనే వి ఐ లెనిన్ గుర్తించినట్లు రష్యాకు బ్రిటన్‌కు వున్న ఆధునిక ఉత్పత్తి సాధనాలలో సగాలు గోధుమంతం, ఇనుప్పు వున్న బాటిలో విశేషాలు, అమెరికాకు వున్న బాటిలో పదోవంతు మాత్రమే వున్నాయి

"ఏ 20 సంవత్సరాల కాలంలోనో వందలాది సంవత్సరాల కాలంలో తరుదేశాలనుఅధిగమించాలని కోరడం తగదనీ, మహాకర్యులారా!" 1918 మే నెలలో కాలంగో డ్యూమా సభలో జారిస్టు రష్యా మంత్రి మండలి అధ్యక్షుడు గోగోవట్స్కీ అన్నమాటలివి

కాని కోకోవట్స్కీ చెప్పిన 20 ఏండ్ల కాలం కంటే తక్కువ కాలంలోనే సోవియట్ దేశం ప్రపంచంలో అత్యాధునిక రాజ్యాలలో ఒకటి కాగలిగింది

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన దేశం సకల శక్తులతోను ముందుకు ఉరకసాగింది, లెనిన్ అన్నట్లు ప్రతి నెలా సాగిందికాదు, చరిత్రలో అనేక దశాబ్దాల క్రమంతో పరిపోలివుంది

సోవియట్ రాజ్యం ఏర్పడినతర్వాత పరిశ్రమల్లో కార్మికుల ఉత్పాదకశక్తి 11.9 రెట్లు పెరిగింది. ఉత్పత్తి సాధనాల తయారీ 99 రెట్లు, ఇంజనీరింగు, లోహపరిశ్రమల తయారీ 800 రెట్లుకు మించి పెరిగింది అక్టోబరు విప్లవ ఫలితంగా పితృస్వామ్యదశలోనే వున్న అనేక జాతులు పెక్కు సంతుకేసి ఆధునిక పరిశ్రమ, కార్మికవర్గాలు స్థాయికి చేరుకొన్నాయి. పారిశ్రామికోత్పత్తి ఆర్థికరంగాలో 75 రెట్లు, కజక్‌లో 66 రెట్లు, కిర్గిజ్‌లో 61 రెట్లు, జార్జియాలో 42 రెట్లు పెరిగింది.

ఈ నాడు ఎనిమిది రోజులలోనే సోవియట్ పరిశ్రమ 1913 సంవత్సరమంతా తయారు చేసినంత ఖరుకును ఉత్పత్తి చేస్తున్నది జారిస్టురష్యాలో ఒక ఏడాదిలో జరిగినదానికంటే యీనాడు సోవియట్ దేశంలో ఒక్క నెలలోనే (కొన్ని సందర్భాలలో ఇంకా తక్కువ కాలంలోనే) కాయ్చు ఉక్కు, నూనె, ఖనిజం ఉత్పత్తి అవుతున్నాయి.

ఈనాడు ఒక్కవారంలో తయారయ్యే విద్యుచ్ఛక్తిని, రసాయనికి పుసరకులను విస్తృతానికిపూర్వం తయారు చేయాలంటే మూడేండ్లకు పైగా పట్టేది ఇంజనీరింగు, లోహపరిశ్రమలో ఇప్పుడు ఒక నెలలోనే ఉత్పత్తికి ఆనాడయితే 25 ఏండ్లకు పైగా పట్టేది అందుచేతనే ఇతర శాఖలలోకూడ అంత అద్భుతమైన విజయాలు కానవస్తున్నాయి. సోవియట్ కాలంలో వ్యవసాయరంగంలో విద్యుచ్ఛక్తి వాడకం పదిరెట్లు పెరిగింది

కమ్యూనిస్టు నిర్మాణం అతి శీఘ్ర గతిని పురోగమిస్తున్నది 1970 నాటికి పారిశ్రామికోత్పత్తి 2.5 రెట్లు పెరుగుతుందని సో. క. పార్టీ కార్యక్రమం చెబుతున్నది. రాబోవు దశాబ్దంలో (1961-70) తలసరి ఉత్పత్తిలో సోవియట్ దేశం అమెరికాకు అధిగమించగలదు

కమ్యూనిజానికి భౌతిక, సాంకేతిక ప్రాతిపదికను నిర్మించడమే పార్టీ యొక్క, ప్రజలయొక్క ప్రధాన ఆర్థిక కర్తవ్యం.

### శ్రామిక ప్రజల పాలన

"సోషలిస్టు సమాజ జీవనం అంతా విశాల ప్రజాస్వామ్యం అనే సూత్రంమీద ఆధారపడివుంది"

(సో క పార్టీ కార్యక్రమం)

"బోల్షివిక్కులే జయించారని కాస్సేపు అనుకొందాం మనల్ని పరిపాలించేదెవరు? . . . బహుశా అలాంటి సమయంలో ఫిట్టర్లు కాటకాలను నిర్వహిస్తారు కమ్మరివాళ్లు దొడ్డ కార్యాలయాలలో వుంటారు కర్మకారులు తింతి-తపాలా శాఖలకు అధ్యక్షత వహిస్తారు. బహుశా గుర్రపు బండ్లవాళ్ళు గవర్నర్లు అవుతారేమో అలాంటిది జరుగుతుందా? ఎన్నటికీ కాదు అలాంటిదేమీ జరగదు సాధ్యమే కాదు అంత కెరటెరి ప్రశ్నకు చరిత్రయే ఖచితంగా జవాబిస్తుంది" అక్టోబరు సాయుధ తిరుగుబాటు ఆరంభం కావడానికి రెండు నెలలముందు "నారోడ్నాయే ప్రవ్దా" అనే అభివృద్ధి నిరోధక పత్రిక పరిగ్గా అదే మాటలు వ్రాసింది.

చరిత్ర దీనికి సమాధానం ఇవ్వనే ఇచ్చింది. కౌళి నిల్లలో నేత కార్మిక స్త్రీ బి పి సిర్కోవా, కర్షక స్త్రీ టి అబుసోవా ఇప్పుడు సుప్రీం సోవియట్ సభ్యులు. సమిష్టి వ్యవసాయ క్షేత్రంలో కర్షక స్త్రీ గవర్నోవా సుప్రీం సోవియట్ ఉపాధ్యక్షురాలు కర్షకుడైన అయిమ్యాన్ ఇప్పుడు ఆర్మీనియా సోవియట్ అధ్యక్షుడు

సుప్రీం సోవియట్‌కు ప్రతినిధులుగా అనేక వేలమంది కార్మిక కర్షకులు ఎన్నికైనారు ఇలా అన్నిస్థాయిలలోను ఎన్నికైన సోవియట్ ప్రతినిధులు యిప్పుడు 18,00,000 మంది వున్నారు.

ఇదే సందర్భంలో ఇంకొక విశేషం గమనించ జ్ఞప్తికి తెచ్చుకోవడంకూడా అవసరం! కాలంగో డ్యూమా లో (1912-17) ఎన్నికైన 409 ప్రతినిధులలో 80 శాతంభూస్వాములు, పెట్టుబడిదారులు; కార్మికులు, చేతివృత్తులవారి వంతు 2.5 శాతం, ఇక శ్రామిక ప్రజల నిజమైన ప్రతినిధులుగా కార్మికులైన ఐదుగురు బోల్షెవిక్కులుమాత్రమే వున్నారు వీరికి నా జారిస్టుప్రభుత్వం సైబీరియా నుండి వెడారులలోకి ప్రవాసం పంపింది.

### సోషలిస్టు ప్రజాస్వామ్యం

1962 లో సుప్రీం సోవియట్‌లో 1443 గురు ప్రతినిధులున్నారు. వీరిలో 44.8 శాతం సరాసరి ఉత్పత్తి కార్యాలలో నిమగ్నమైన కార్మిక కర్షకులు. మిగిలిన వారుకూడా కార్మికులు, సమిష్ట వ్యవసాయదారులు, సోవియట్ మేధావులే; వారిని వివిధ ప్రభుత్వ, ప్రజా సంస్థలలో పనిచేయడానికి సోవియట్ శ్రామికప్రజలే ఎన్నుకొన్నారు

విప్లవానికి పూర్వం దేశపుటేలలలో వుండే రాష్ట్రాల ప్రజలకు ఓటు హక్కులు లేవు ఇప్పుడు సుప్రీం సోవియట్ 58 దేశాల, జాతుల ప్రతినిధులు వున్నారు.

ముఖ్యమైన ప్రభుత్వ, పార్టీ పత్రాలను నేత్ర వ్యాపితంగా ఇవ్వడం సోవియట్ జీవితంలో ఒక ప్రధానాంశమైంది. ఏడేండ్ల ప్రణాళిక లక్ష్యాలను శ్రామిక ప్రజల సామూహిక సభలలో చర్చించారు ఈ చర్చల సందర్భంలో 46 లక్షల మందికి పైగా వివిధ ప్రతిపాదనలను సవరణలను చేశారు పార్టీ కార్యక్రమం చర్చల్లో కూడ అంతమందే పాల్గొన్నారు

లక్షమంది శ్రామిక ప్రజలు కాప్రమేస్ కోళ్ళల్లో, పౌర రక్షణ దళాలలో, యితర ప్రజాసంస్థలలో సభ్యులుగా వుంటున్నారు.

సోషలిస్టు ప్రజాస్వామ్యం ఇంకా హెచ్చుగా అభివృద్ధి చెందించడంవల్ల ప్రభుత్వాధికార ఉపకరణాలు ప్రజా స్వచ్ఛందపాలనా ఉపకరణాలుగా క్రమేపీ పరివర్తనం చెందుతాయని సో. క. పార్టీ కార్యక్రమం చెబుతోంది

ఈ కమ్యూనిస్టు స్వచ్ఛందపాలనలో సోవియట్లు, కోడ్ యూనియన్లు సహకార సంస్థలు, శ్రామికప్రజల ఇతర ప్రజా సంస్థలు పాలుపంచుకుంటాయి ఆ విధంగా సమాజంలో సభ్యులందరూ సోషలిస్టు వ్యవహారాల నిర్వహణలో భాగస్వాములు కావడం సాధ్యమవుతుంది.

### ప్రజలకు మంచిజీవితం

"పెరుగుతూవుండే ప్రజల భౌతిక సాంస్కృతికావసరాలను రానురాను మరింత సంపూర్ణంగా తీర్చగలగడమే సోషలిజం లక్ష్యం" (సో క. పార్టీ కార్యక్రమం.

సోవియట్ కాలంలో దేశ జాతీయాదాయం 25 రెట్లు పెరిగింది మరింత సాధ్యమైన రకరకాల వినియోగ సరుకుల ఉత్పత్తి పెరిగింది

ఉదాహరణకు 1940 లో పోల్చి చూస్తే మాంసంఅమ్మకం గతసంవత్సరం రెట్లుకుపైగా పెరిగింది, పాలు, వెన్న, జున్ను వగైరా 6½ రెట్లు, పండ్లదారక 4.6 రెట్లు, ఆహారధాన్యాలు దాదాపు మూడురెట్లు పెరిగాయి

విప్లవానికి పూర్వం కార్మిక కర్షకుల జీవిత పరిస్థితులూ, ఇప్పటి పరిస్థితులూ పోలికలేవు

పూర్వం ఎక్ స్లోగాన్ అనే పారిశ్రామికవేత్త వుండేవాడు, అతని సాలుసరిలాభం ఏడాదిమీద 40 వేల మంది కార్మికులు తెమకునే వేతనంతో సరిపోయేది. ప్రతి భూస్వామి భూమి గురించి చూస్తే 388 గురు పేద రైతులకుండే భూమికి సమంగా వుండేది రైతుకుటుంబాలలో సుమారు 15 శాతం అసలు పంటకే చేసేవారు కాదు

మాస్కో మహానగరంలో మూడువుంటి అవసరమైన కనీస సౌకర్యాలు కూడ లేకుండా 3,25,000 మంది నివసించేవారు. ఆ నాటి మాస్కో గైడ్-బుక్‌లో ఇలా వుంది: "జనానికి పరుపులు, ఇతరత్రా పడుకునే సౌకర్యాలు ఏమీలేకుండా మూడు నాయ్యాచెక్కలు వుండడం సర్వసాధారణం ఇలాంటి చెక్కల మీదనో, వాటితో నిర్మించిన అంచెలక్రిందనో లేదా మీద నో కాపురముండే దేశన్న కుటుంబాలకు ఇంటివాటాలున్నాయి అసలు ఒక పడకమీద నే ఇద్దరుముగ్గురు పడుకోవడం కూడ అరుగేమీ కాదు

కెయింట్ పీటర్స్‌బర్గ్ (ఇప్పుడు లెనిన్‌గ్రాడ్)లో పుటిలావ్ ఫ్యాక్టరీలో టి. ఎం. కుత్యేయేవ్ అనే కార్మికుడు వుండేవాడు. అతనికి 14 మంది సంతానం, వారిలో బ్రతికి బట్టకట్టింది ఇద్దరు మాత్రమే ఈ కుటుంబమంతా ఒకే ఒక ఇరుకు గదిలో నివసించేది ఇంతకూ ఆ కార్మికుడు ఎవరు? ప్రథమ సోవియట్ రోదసీనౌకా తీసుకుడు యూరీ గగారిన్‌కు స్వయానా తాత!

సోవియట్ కాలంలో పట్టణాలలోను, కార్మికుల పేటలలోను నివాస స్థలం 5.6 రెట్లు పెరిగింది గత పిగేండ్ల కాలంలో ఐదుకోట్లమంది — అంటే దాదాపు మొత్తం జనాభాలో సాలుగోవంతు మంది కొత్తఇండ్లలో ప్రవేశించారు ఇటీవలి సంవత్సరాలలో ఎలాంటి వెయ్యిమందికి అమెరికా, ఫ్రాన్సు దేశాలలో కట్టే ఇండ్లకంటే సోవియట్ దేశంలో కట్టేంపు ఇండు కడుతున్నారు. మరో 20 ఏండ్లలో నివాసస్థలం దాదాపు యింకా మూడురెట్లు పెరుగుతుంది.

కనీసం 20 సంవత్సరాలలో తలసరి నిజమైన ఆదాయం 250 శాతాని పైగా పెరుగుతుందని పార్టీ కార్యక్రమం చెబుతోంది, రెండవ దశాబ్దంలో భౌతిక, సాంస్కృతిక లాభాలు ఎన్నడూ లేనంతగా యి, ఆధిక్యంగా అవసరాలనుబట్టి పంపకం జరగాలన్న కమ్యూనిజం సూత్రానికి పరివర్తనం చెందేందుకు అవసరమైన తొలి భౌతిక పరిస్థితులు ఏర్పడతాయి

### ప్రపంచ సాంస్కృతిక విప్లవానికి ఉన్నతపథం

"ప్రపంచ వ్యాపిత సాంస్కృతిక విప్లవానికి ఒక ఉన్నత పథాన్ని సృష్టించింది అక్టోబరు విప్లవం."

—వి ఐ లెనిన్

శ్రామిక ప్రజలు అధికారాన్ని హస్తగతం చేసుకొన్నప్పుడు రష్యాలో మానవ నాగరికత సర్వనాశనమవుతుందని తోస్యం చెప్పిన "ప్రవక్తలు" వున్నారు. "మనదేశం శాశ్వతమవుతోంది" అని "కవ్యాలూర్లలు" అనే పత్రిక వాపోయింది "మతం, నీతి విలువలు, సౌన్దర్యం, తదితర మానవ విలువలన్నీ నాశనమే"

ఈనాడు ఆ వాదనలు బట్టి చిత్తగించి తెలిసిపోయింది

సోవియట్ భూమిలో నిరక్షరాస్యత ఏనాడో రద్దయింది ఇప్పుడు ప్రతి ఎదిమందిలోనూ జనాభాలో 120 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు - అంటే 1914 నాటికంటే 15 రెట్లుకుపైగా వున్నారు. అమెరికాలో 111 మంది, ఫ్రాన్సులో 44 మంది, బ్రిటన్‌లో 49 మంది మాత్రమే వున్నారు

ఈనాడు అమెరికాలోకంటే సోవియట్ దేశంలో మూడురెట్లుకు పైగా ఇంజనీర్లు ఏటా తయారవుతున్నారు

వివిధ జాతులు నివసించే ప్రాంతాలలో ప్రజల సంస్కృతి గుర్తు తెలియనంతగా మారిపోయింది బైలోరిష్యాలో 66,000 మంది, ఉజ్బెకిస్తాన్‌లో 1,14,000 మంది, టర్క్‌మేనియాలో 14 వేలమంది విద్యార్థులున్నారు. 1914లో యీ రిపబ్లిక్కులలో ఒక్క ఉన్నత విద్యాలయమైనా లేదు

సోవియట్ శాస్త్రవేత్తలు తమ దేశానికి గౌరవ తెచ్చి పెడుతున్నారు. సకల శాస్త్రీయ విభాగాలలోను అత్యద్భుత విజయాలను సాధించారు

ప్రపంచంలో ప్రప్రథమంగా భూమికి ఉపగ్రహాన్ని సృష్టించింది సోవియట్ దేశమే సోవియట్ రాకెట్ మొట్టమొదటిసారిగా భూమ్యాకర్షణను ఛేదించుకొని అంతర్గ్రహయానం చేశాయి చంద్రునిమీద తమ చిహ్నాన్ని నిలిపింది సోవియట్సే, చంద్రుని ఆవలి భాగం ఫోటోలు కూడ తీశారు. సోవియట్ పౌరులైన యూరీ గగారిన్, హెర్మన్ టిటోవ్ ప్రథమ రోదసీ యాత్రికులు

కమ్యూనిజానికి సాంకేతిక భౌతిక ప్రాతిపదికలు సృష్టించడానికి, పార్టీ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ఏకాగ్ర దీక్షతో కృషి చేస్తున్నారు

సోవియట్ సమాజం ఎంతో ఉపకరించే చరిత్రను నేర్పుతున్నది ఇప్పటికి సాధించిన దానినిబట్టి గర్వించవలసినదే గాక కమ్యూనిజం తప్పనిసరిగా జయిస్తుందన్న నమ్మకాన్ని కూడ తెలుపుతున్నది. సోవియట్ ప్రజలఅజేయమైన బలానికీ, ఆ పార్టీ విజ్ఞతకూ, లెనిన్ భావాలకు అదొక నిదర్శనం

### కమ్యూనిజానికి మార్గం

మానవాళికంతకూ కమ్యూనిజం మార్గాన్ని చూపించినదే 1917 అక్టోబరు మహా సోషలిస్టు విప్లవం. ఈ నాడు సోషలిస్టు శిబిరంలోవున్న 100 కోట్ల జనాభాకు పైగా ఆమార్గాన్ని అనుసరిస్తున్నారు.

22 వ పార్టీ కాంగ్రెసులో యీ కార్యక్రమాన్ని ఆమోదించి త్వరలో సంవత్సరం అవుతుంది ఇప్పటికే జరిగిన సెమ్లో సాధించిన దానినిబట్టే మార్క్సిజం - లెనినిజం పతాకక్రింద, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సోవియట్ ప్రజలు కమ్యూనిస్టు సమాజాన్ని నిర్మించగలరని మరోసారి రుజువుపడుతున్నది కేటిసోవియట్ తరంవారికి కమ్యూనిస్టు సమాజంలో జీవించడమనేది కలగా వుండేది కనీసం 25 సంవత్సరాలవాడు తాను నిర్ణయించుకున్న మహాకార్యాన్ని సోవియట్ ప్రజలు జయప్రదంగా నిర్వహిస్తున్నారు.

మరింత సాధ్యమైన రకరకాల వినియోగ సరుకుల ఉత్పత్తి పెరిగింది

ఉదాహరణకు 1940 లో పోల్చి చూసే మాంసంఅమ్మకం గతసంవత్సరం రెట్లుకుపైగా పెరిగింది, పాలు, వెన్న, జున్ను వగైరా 6½ రెట్లు, పండ్లదారక 4.6 రెట్లు, ఆహారధాన్యాలు దాదాపు మూడురెట్లు పెరిగాయి

విప్లవానికి పూర్వం కార్మిక కర్షకుల జీవిత పరిస్థితులూ, ఇప్పటి పరిస్థితులూ పోలికలేవు

పూర్వం ఎక్ స్లోగాన్ అనే పారిశ్రామికవేత్త వుండేవాడు, అతని సాలుసరిలాభం ఏడాదిమీద 40 వేల మంది కార్మికులు తెమకునే వేతనంతో సరిపోయేది. ప్రతి భూస్వామి భూమి గురించి చూస్తే 388 గురు పేద రైతులకుండే భూమికి సమంగా వుండేది రైతుకుటుంబాలలో సుమారు 15 శాతం అసలు పంటకే చేసేవారు కాదు

మాస్కో మహానగరంలో మూడువుంటి అవసరమైన కనీస సౌకర్యాలు కూడ లేకుండా 3,25,000 మంది నివసించేవారు. ఆ నాటి మాస్కో గైడ్-బుక్‌లో ఇలా వుంది: "జనానికి పరుపులు, ఇతరత్రా పడుకునే సౌకర్యాలు ఏమీలేకుండా మూడు నాయ్యాచెక్కలు వుండడం సర్వసాధారణం ఇలాంటి చెక్కల మీదనో, వాటితో నిర్మించిన అంచెలక్రిందనో లేదా మీద నో కాపురముండే దేశన్న కుటుంబాలకు ఇంటివాటాలున్నాయి" అసలు ఒక పడకమీద నే ఇద్దరుముగ్గురు పడుకోవడం కూడ అరుగేమీ కాదు

కెయింట్ పీటర్స్‌బర్గ్ (ఇప్పుడు లెనిన్‌గ్రాడ్)లో పుటిలావ్ ఫ్యాక్టరీలో టి. ఎం. కుత్యేయేవ్ అనే కార్మికుడు వుండేవాడు. అతనికి 14 మంది సంతానం, వారిలో బ్రతికి బట్టకట్టింది ఇద్దరు మాత్రమే ఈ కుటుంబమంతా ఒకే ఒక ఇరుకు గదిలో నివసించేది ఇంతకూ ఆ కార్మికుడు ఎవరు? ప్రథమ సోవియట్ రోదసీనౌకా తీసుకుడు యూరీ గగారిన్‌కు స్వయానా తాత!

సోవియట్ కాలంలో పట్టణాలలోను, కార్మికుల పేటలలోను నివాస స్థలం 5.6 రెట్లు పెరిగింది గత పిగేండ్ల కాలంలో ఐదుకోట్లమంది — అంటే దాదాపు మొత్తం జనాభాలో సాలుగోవంతు మంది కొత్తఇండ్లలో ప్రవేశించారు ఇటీవలి సంవత్సరాలలో ఎలాంటి వెయ్యిమందికి అమెరికా, ఫ్రాన్సు దేశాలలో కట్టే ఇండ్లకంటే సోవియట్ దేశంలో కట్టేంపు ఇండు కడుతున్నారు. మరో 20 ఏండ్లలో నివాసస్థలం దాదాపు యింకా మూడురెట్లు పెరుగుతుంది.

కనీసం 20 సంవత్సరాలలో తలసరి నిజమైన ఆదాయం 250 శాతాని పైగా పెరుగుతుందని పార్టీ కార్యక్రమం చెబుతోంది, రెండవ దశాబ్దంలో భౌతిక, సాంస్కృతిక లాభాలు ఎన్నడూ లేనంతగా యి, ఆధిక్యంగా అవసరాలనుబట్టి పంపకం జరగాలన్న కమ్యూనిజం సూత్రానికి పరివర్తనం చెందేందుకు అవసరమైన తొలి భౌతిక పరిస్థితులు ఏర్పడతాయి

### ప్రపంచ సాంస్కృతిక విప్లవానికి ఉన్నతపథం

"ప్రపంచ వ్యాపిత సాంస్కృతిక విప్లవానికి ఒక ఉన్నత పథాన్ని సృష్టించింది అక్టోబరు విప్లవం."

—వి ఐ లెనిన్

శ్రామిక ప్రజలు అధికారాన్ని హస్తగతం చేసుకొన్నప్పుడు రష్యాలో మానవ నాగరికత సర్వనాశనమవుతుందని తోస్యం చెప్పిన "ప్రవక్తలు" వున్నారు. "మనదేశం శాశ్వతమవుతోంది" అని "కవ్యాలూర్లలు" అనే పత్రిక వాపోయింది "మతం, నీతి విలువలు, సౌన్దర్యం, తదితర మానవ విలువలన్నీ నాశనమే"

ఈనాడు ఆ వాదనలు బట్టి చిత్తగించి తెలిసిపోయింది

సోవియట్ భూమిలో నిరక్షరాస్యత ఏనాడో రద్దయింది ఇప్పుడు ప్రతి ఎదిమందిలోనూ జనాభాలో 120 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు - అంటే 1914 నాటికంటే 15 రెట్లుకుపైగా వున్నారు. అమెరికాలో 111 మంది, ఫ్రాన్సులో 44 మంది, బ్రిటన్‌లో 49 మంది మాత్రమే వున్నారు

ఈనాడు అమెరికాలోకంటే సోవియట్ దేశంలో మూడురెట్లుకు పైగా ఇంజనీర్లు ఏటా తయారవుతున్నారు

వివిధ జాతులు నివసించే ప్రాంతాలలో ప్రజల సంస్కృతి గుర్తు తెలియనంతగా మారిపోయింది బైలోరిష్యాలో 66,000 మంది, ఉజ్బెకిస్తాన్‌లో 1,14,000 మంది, టర్క్‌మేనియాలో 14 వేలమంది విద్యార్థులున్నారు. 1914లో యీ రిపబ్లిక్కులలో ఒక్క ఉన్నత విద్యాలయమైనా లేదు

సోవియట్ శాస్త్రవేత్తలు తమ దేశానికి గౌరవ తెచ్చి పెడుతున్నారు. సకల శాస్త్రీయ విభాగాలలోను అత్యద్భుత విజయాలను సాధించారు

ప్రపంచంలో ప్రప్రథమంగా భూమికి ఉపగ్రహాన్ని సృష్టించింది సోవియట్ దేశమే సోవియట్ రాకెట్ మొట్టమొదటిసారిగా భూమ్యాకర్షణను ఛేదించుకొని అంతర్గ్రహయానం చేశాయి చంద్రునిమీద తమ చిహ్నాన్ని నిలిపింది సోవియట్సే, చంద్రుని ఆవలి భాగం ఫోటోలు కూడ తీశారు. సోవియట్ పౌరులైన యూరీ గగారిన్, హెర్మన్ టిటోవ్ ప్రథమ రోదసీ యాత్రికులు

కమ్యూనిజానికి సాంకేతిక భౌతిక ప్రాతిపదికలు సృష్టించడానికి, పార్టీ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ఏకాగ్ర దీక్షతో కృషి చేస్తున్నారు

సోవియట్ సమాజం ఎంతో ఉపకరించే చరిత్రను నేర్పుతున్నది ఇప్పటికి సాధించిన దానినిబట్టి గర్వించవలసినదే గాక కమ్యూనిజం తప్పనిసరిగా జయిస్తుందన్న నమ్మకాన్ని కూడ తెలుపుతున్నది. సోవియట్ ప్రజలఅజేయమైన బలానికీ, ఆ పార్టీ విజ్ఞతకూ, లెనిన్ భావాలకు అదొక నిదర్శనం

# సెప్టెంబరు 8 కి పూర్వమున్న పరిస్థితినిపునరుద్ధరిస్తేనే చర్చలు

## చైనా భారత వివాదంలో మధ్యవర్తులకు ప్రధాని నెహ్రూ లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 5

చైనాతో తాము సంభాషణలకు పూనుకోవాలంటే కనీసం గత సెప్టెంబరు నెల 8 వ తేదికి పూర్వంవున్న యథాతథ స్థితిని పునరుద్ధరించవలసి వుంటుందని చైనా - భారత సరిహద్దు వివాదంపై ఉభయులమధ్యా రాజీకుదర్చడానికి వ

# దేశభక్తి ప్రేరితులైన ప్రజలచే 'జాతీయరక్షణనిధికి' విరాళాలు

## మాతృదేశ రక్షణకు వాడవాడలా ప్రదర్శిస్తున్న మహోత్సాహం

విజయవాడ, నవంబరు 6

దేశభక్తి ప్రేరితులయిన ప్రజలు, ప్రభుత్వోద్యోగులు మహోత్సాహంతో 'జాతీయ రక్షణనిధి'కి విరివిగా విరాళాలు చెల్లిస్తున్నారు.

### తిరుపతి కౌన్సిల్‌చే రు. 2500 ల విరాళం

తిరుపతి పురపాలక సంఘము వారు తేదీన జాతీయ రక్షణ నిధికి రు. 2500లు ఇచ్చుటకు తీర్మానించారు. 1 వ తేదీన విద్యార్థులు పూర్తిగా పనిపాట్లు జరిపారు.

### అనంతపురం

రాయలసీమ విద్యుచ్ఛక్తికళాశాల బ్రతకపున రు 1000 ల నిధి యిచ్చినారు. ఉద్యోగులందరు ఒక దినం జీతము యిచ్చుటకు సమ్మతించారు.

గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు రు 2000 లు పంపించారు. అధ్యాపకులుఒకరోజుజీతం యిచ్చారు. సెంట్రల్ ఎక్సైజు డిపార్టుమెంటు, గవర్నమెంటు హైస్కూలు వారు ఒక దినం జీతం ఇచ్చారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ డి. జ్వాల నయ్య రెండు ఉంగరాలు, శ్రీ కె. ఎస్టీ రప్ప సతీమణి శ్రీమతి ఆదెమ్మగారు రెండు బంగారు నగలు ఇచ్చారు

ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టరు శ్రీ అశోక్‌కుమార్ గారు ప్రతినెలా తన జీతములో రు 25/- ఇచ్చుటకు సమ్మతించినారు. (వి. వి.)

### కాకినాడ విద్యార్థులపూరేగింపు

కాకినాడలోని అన్ని పాఠశాలల విద్యార్థులు చైనా దురాక్రమణ దుర్నయను నిరసిస్తూ మూడవ తేదీన పూరేగింపు జరిపారు.

కాకినాడ పట్టణ యువజన మహాసభ రెండవ తేదీన సూర్యకళామందిరంలో శ్రీమతి గంటిపూడి కమలాదేవి గారి అధ్యక్షతను జరిగింది. సభకు యువతీ యువకులు, విద్యార్థులు, విద్యార్థినులు సుమారు 500 మంది విచ్చారు. ఈ సమావేశానికి శ్రీ ఏలేటి శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు. జాతీయ రక్షణ నిధి సేకరణకు శ్రీ పాలుభూపతి సుబ్బారాయుడు గారు అధ్యక్షులుగా ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

కాకినాడ పట్టణ సైకిలు రిక్షా యజమానుల సంఘ సభ్యులు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ కొప్పర్తి వీరభద్రరావుగారి అధ్యక్షతను అక్టోబరు 31 న సమావేశమై, ఈసంవత్సరం రిక్షా లైసెన్సులు పుంజూరు చేయించుటకు వసూలు చేసిన సొమ్ములోనుండి శాస్త్రీక మాదిరి వనభోజనం మానుకొని రు. 500 లను జాతీయరక్షణ నిధికి పంపాలని తీర్మానించారు. (వి. వి)

### ఏలూరు

ఏలూరు శ్రీ ఎస్ జె పి. బట్టాచార్య సగల పనివారు రక్షణ నిధికి రు 116 లు పంపించారు.

ఏలూరు కళాశాల విద్యార్థి ఫెడరేషన్ సమావేశంలో చైనా దురాక్రమణను ఖండించుతూతీర్మానించారు

ఏలూరు శ్రీ కృష్ణా జ్యూటుమిల్సు లిమిటెడ్, వర్కర్సు స్టాఫ్ ఒకరోజు వేతనము రు 3500/-లున్ను, మేనేజిమెంటు, లెస్సీస్ అయిన ఈస్టిండియా కమర్షియల్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ వారు రు 3500/-లున్ను మొత్తం రు 7000/- లు పంపించారు.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు రీజినల్ కో ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసరు, ఆడిటు సిబ్బంది రు. 116 లు కిషన్సు బ్యాంకుకు జమకట్టారు

మేనేజిమెంటువారు యీ యుద్ధం పున్నంతవరకు ప్రతినెలా రూ 3500/- పంపించుటకు నిర్ణయించినట్లు తెలిసింది. ఇదేగాక మేనేజిమెంటువారు సైనికుల పుల్లెన్ దుస్తుల నిమిత్తం రూ 1000/- పూలు యిచ్చుటకు నిర్ణయించారు. (వి వి)

### ప్రొద్దుటూరు

శ్రీ వై. ఈశ్వరరెడ్డి యం పి. గారి జాయకత్వాన కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీవారు జాతీయరక్షణనిధికి రు 260-లు వసూలుచేసి 'సత్యసాది' పత్రిక ద్వారాపంపించారు

నవంబరు 1 న ప్రొద్దుటూరు మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు చైనా దురాక్రమణను నిరసిస్తూ పూరేగింపు జరిపారు.

మోదంపల్లి ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు రు 13-82 పంపారు

జాతీయరక్షణ నిధికి ప్రొద్దుటూరు హోల్‌సేల్ జవుళి వ్యాపారస్థులు, జిల్లా ఆయిల్ మిల్సు అసోసియేషన్, హోటరీక్లబ్ సంస్థల తరపున ఒక్కొక్కరు వెయ్యినూట పదహారు రూపాయల పంపించుటకు తీర్మానించారు ఇంకా ఈ క్రిందివారు విరాళాలుపంపించారు: బొల్లవరం రైతులు రు 216/- ఆంధ్రబ్యాంకు రు 62/-, స్టేట్‌బ్యాంకు రు 87/-, కె. యం. సుబ్బయ్యశెట్టి రు 33/-

కైరు సర్వీసువారు రు 50/-.

ఒకరోజు జీతమును రక్షణనిధికి పంపించినవారు: సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఫక్కిరారెడ్డి, వారిస్టాఫ్, మునిసిపల్ హైస్కూలు టీచర్సు, మునిసిపల్ ఆఫీసుస్టాఫ్, ప్రొద్దుటూరు సమితి స్టాఫ్, ఓరియంటల్ హైస్కూలు స్టాఫ్, కెనరా ఇండస్ట్రియల్ డిపాజిట్ బ్యాంకింగు సిండికేట్ లిమిటెడ్ కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్, పాలిటెక్నిక్ టెక్నికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు మొదలగువారు (వి. వి)

### రాజమండ్రి

ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి. వర్క్సు పాపు వర్కర్స్ యూనియన్ శ్రీ రామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ఒకరోజు కూలిని జాతీయ రక్షణనిధికి పంపుటకు, అవసరమైతే సైనికులుగా చేరుటకు, రక్తదానం చేయడానికి తీర్మానించారు.

రాజమండ్రి టింబర్ బ్రోకర్స్ అసోసియేషన్ వారు రు890/-పంపారు.

రాజమండ్రి సెంట్రల్ కూరగాయల మార్కెట్ చిల్లర వర్తక సంఘంవారు రు 558/- లు పంపారు.

రాజమండ్రి హోటల్ యజమానుల సంఘంవారు రు 1116/- ఇచ్చారు.

రాజమండ్రి పాలు, పెరుగు వర్తక సంఘంవారు రు 1116 లు పంపారు.

శ్రీరామనగర్ బాలవిజ్ఞాన మందిరం వారు రు 16-50 లు ఇచ్చారు రాజమండ్రి స్టార్ ఎలక్ట్రిక్ కంపెనీ వారు రు 800 లు పంపారు కాస్మో పాలిటన్ క్లబ్ వారు రు 70 లు పంపారు రాజమండ్రి టెలిగ్రాఫ్ ఆఫీసుక్లాస్ 3 రు 45 లు క్లాస్ 4, తిరగతి వారు రు 50 లు పంపారు

రాజమండ్రి పోస్టల్ ఎంప్లాయీస్ క్లాస్ '3' సంఘంవారు రు. 100 లు పంపారు. టెలిగ్రాఫ్ క్లాస్ 3, క్లాస్ 4 సంఘంవారు రు 116, హోటల్ ఓనర్సు ఎసోసియేషన్ వారు రు.1116లు పంపారు. స్థానిక జట్లసంఘంవారు రు. 500 లకు వసూళ్ళు ప్రారంభించారు.

రాజమండ్రి పేపరుమిల్లు వర్కర్స్ యూనియన్ కార్మికులు ఒకరోజు జీతం ఎంపడానికి నిర్ణయించారు. కృష్ణాబాయి బుల్‌వర్క్సు శ్రీ మానే ఎల్లిసుబ్బన్న, కృష్ణమూర్తిగారు రు 116 లు పంపారు. పేట్ మజిలాల్ రు 1001/- లు పంపారు

ఏవతరగతి పోస్టల్ యూనియన్ సభ్యులు ఒకరోజుజీతం పంపడానికి నిర్ణయించి వసూళ్లు చేస్తున్నారు

దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి కమిటీవారు దేశరక్షణ నిమిత్తం జరిగిన అవసరపాటునిధి చేపట్టుటంలో రైళ్ళు నడపటానికి శక్తివంచన లేకుండా రైల్వే కార్మికులు కృషిచేయాలని రైల్వే కార్మికులందరికి విజ్ఞప్తిచేశారు.

రాజమండ్రి డబుల్ లైను ఎస్టేట్ ఇంజనీరు ఆఫీసు స్థానపుండ ఒకరోజు జీతం రక్షణనిధికి యూనియన్ ఆధిపత్యాన వసూలు చేసినట్లు శ్రీ ఎళినిస్వామి ప్రకటించారు.

### విజయపురి

నాగార్జునసాగరులోని అన్ని డిపార్టుమెంట్లలో పనిచేసే 4 వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులు తమజీతంనుండి ఒకరోజు వేతనం, ఇవ్వాలని నిర్ణయించారు.

నాగార్జున సాగరులో డ్యాం డివిజన్‌కు చెందిన ఆఫీసు జవాను శ్రీమంతా సత్యలింగం గారు తనకు వచ్చే నెలజీతం రు 63-60 న. పైసలు పంపారు.

నాగార్జున సాగర్ డాంలో పని చేస్తున్న కార్మికులు, అధికారులు, ఇతరులు ఇంతకుపూర్వం ఇచ్చిన ఒకరోజు వేతనంతోపాటు మరికొంత డబ్బును కూడా పోగు చేయడానికి పూనుకున్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో చీఫ్ ఇంజనీర్ శ్రీ జాఫర్ ఆలీ ప్రసంగించారు

సభావేదికమీదకు అనేకమంది కార్మికస్త్రీలు వచ్చి తమ పనులకున్న దిద్దులను ఇతర చిన్న చిన్న ఆభరణాలను రక్షణ నిధికొరకు సమర్పించారు. చాలామంది ధనరూపంగా విరాళాలు ఇచ్చారు

చైనావారు మన భూభాగం మండి పోలగేంతవరకు ప్రతి నెల రు. 200 ఇస్తానని ఒక ఉద్యోగస్తుడు ప్రకటించారు.

వచ్చే వాల్టువారాలు, ప్రతివారం, ఒక వంద సీసాల రక్తం పంపించాలని నాగార్జునసాగర్ ఆస్పత్రి నిర్ణయించుకున్నది

### చాటపర్రు

పశ్చిమ గోదావరిజిల్లా చాటపర్రు విశాల సహకార సంఘమువారు ఫున రు 116/-లు పంపారు.

బాదు, రు 501, శ్రీ ఫరీద్ జాన్ మెహబూబ్ రు 330

సుల్తాన్ బజారులోని మార్వాడి హింగూ విద్యాలయ ఉపాధ్యాయులు ఒక రోజు వేతనాన్ని రక్షణ నిధికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు

నికింద్రాబాదులోని తాజ్ మహల్ హోటల్ పనివారు రు. 200

ఆర్య ఇండస్ట్రియల్ అండ్ తాతా స్టాక్‌యార్డు వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ సాంబమూర్తిగారు ఎ. ఐ టి యు సి కి అనుబంధంబబడ్డ సంఘ కార్మికులు నవంబరు నాలవ తేదీన పనిచేసి తమజీతాన్ని రక్షణనిధికి ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలుపుతున్నారు.

ఆర్. టి సి కండక్టరు శ్రీ యం యల్. నరసింగరావు సెలకు రు 10లు, డ్రైవర్ అహ్మద్ షెరీఫ్ సెలకు రు లు చొప్పున ఇస్తూ వుంటామని తెలియచేశారు.

మలేరియా నిరోధక ప్రోగ్రాం ఉద్యోగస్తులు ఒకరోజు జీతాన్ని ఇచ్చివేశారు. ఆర్ టి. సి. రిక్రియేషన్ క్లబ్సు, తన నిధులనుండి రు 150 లు యిచ్చింది. హైద్రాబాద్‌లోని రేడియం ఇన్‌స్టిట్యూట్ పనివారలు ఒకరోజు జీతం యిస్తున్నారు డా ఎం అప్పల్ కురభిషి మూడు బంగారు గుండీలను యిచ్చారు.

అక్కడ నర్సుగా పని చేస్తున్న శ్రీమతి బి. డి విజెవ్వార్, ఒక తులం బంగారం ఇచ్చారు. స్టాఫ్ మెంబరు శ్రీ ఎ వెంకటస్వామి తన బంగారపు ఉంగరాన్నిచ్చారు ఫూన్‌గా పని చేస్తున్న శ్రీ హమీద్‌ఖాన్, అప్పటికప్పుడు రెండురూపాయాలుఇచ్చాడు తన రక్తాన్నిఇస్తానని వాగ్దానం చేశారు సెక్రటేరియట్ లోని ఆంధ్రప్రదేశ్ యన్ జి ఓలు, నాల్గవ తరగతి ఉద్యోగస్తులు తమ ఒకరోజు వేతనం రు 14000 లను సమర్పించుకొన్నారు.

హోం డిపార్టుమెంటుకు చెందిన శ్రీ గోపాలఅయ్యంగార్ ఒక బంగారు కాసు ఇచ్చారు. మున్సిపల్ వ్యవహారాలమంత్రి పర్సనల్ అసిస్టెంటు శ్రీ వి. వి. చౌదరి బంగారు గాజులు ఇచ్చారు. ప్రాజెక్టుల డిపార్టుమెంటుకు చెందిన శ్రీ యల్ కె. నారాయణరెడ్డి బంగారపు ఉంగరం ఇచ్చారు.

హైద్రాబాద్ సెంట్రల్ రైల్వే ఆఫీసు ఉద్యోగస్తులు రు. 270-58 రక్షణ నిధికి జమకట్టారు

### వేటపాలెం

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా,

(మిగతా 4 వ పేజీలో)

# చైనా దురాక్రమణకు ఆంధ్రదేశం నిరసన

విజయవాడ, నవంబరు 5

చైనా దురాక్రమణకు నిరసన తెలుపుటకుగాను పలుచోట్ల సభలు జరిగాయి వక్తలందరూ భారతదేశ రక్షణకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను సమర్థించారు "యుద్ధభూమిలో అరువులు బాసిన భారతయోధులకు జోహార్లర్పించారు. రక్షణ నిధికి విరాళాలు కూడా సమర్పిస్తున్నారు

ఏలూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన స్థానిక వై. యం. హెచ్ కళాక్షేత్రం హాల్లో అక్టోబరు 31 న బహిరంగసభ జరిగింది.

సభకు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వీరమాచినేని విమలాదేవిగారు అధ్యక్షత వహించారు ఆమె భారత-చైనా సరిహద్దు సమస్యను వివరించుకూ, చైనా మాక్‌మహాన్ రేఖను దాటి, భారత దేశ భూభాగంలోకి చొచ్చుకొని రావడము అక్రమమని చేశారన్నారు ఈ దురాక్రమణ దుర్నయను ప్రతి భారతీయుడు ఖండించి తీరాలన్నారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావుగారుపన్యసిస్తూ, కొందరు, కమ్యూనిస్టులపై లేని పోని నిందారోపణలకు దిగుతూ, దుమారం లేపాలని ప్రయత్నాలు జేస్తున్నారనీ, దేశభక్తిలో కమ్యూనిస్టులం అందరికన్నా ముందు వరసలో నిలబడతామని చరిత్ర రుజువు చేస్తుందన్నారు

అతిథివాత శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు, ఎం ఎల్ ఏ, శ్రీ గారపాటి సత్యనారాయణగార్లుపన్యసించారు.

భారత దేశంతో స్నేహ సంబంధాలు పెంచుకొని, శాంతికి అనుకూలమైన పద్ధతిలో, చైనా వెంటనే సెప్టెంబరు 8వ తేదీ నున్న స్థావరాలకు మరలివెళ్ళి సంప్రతింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగాను, దేశరక్షణకొరకు అన్ని పార్టీలు ఏకోన్ముఖంగా కృషి చేయాలని సభలో తీర్మానం జేశారు.

సభలో రక్షణనిధికి గాను కొంతమంది విరాళాలు ప్రకటించారు.

శ్రీమతి విమలాదేవి రు 50, శ్రీ ఎస్ జె వి భట్టాచార్య రు. 116, శ్రీ కిరపల్లి ధర్మారావు రు. 5, శ్రీ కాశీ ఎశ్వరాధం రు. 2, మరికొన్ని వార్తా నాలు జరిగినాయి.

ఏలూరు శ్రీ కృష్ణా జూట్ మిల్లు కార్మికులు ఒకరోజు కూలిక్రింద వచ్చిన 3,200 లను, అదే విధంగా మేనేజిమెంటు వారు సొంత రు.3200లను ఇచ్చుటకు నిర్ణయించారు ఏలూరు మున్సిపల్ కార్మికులు ప్రతి కార్మికుడు రూపాయి చొప్పున ఇచ్చుటకు సంసిద్ధతను తెల్పారు. పి ఆర్ రెడ్డి కళాశాల విద్యార్థులు ఇప్పటికే పట్టణంలో రు. 567 ప్రోగుచేశారు. ప్రతి అధ్యాపకుడు రు. 5 చొప్పున ప్రతి విద్యార్థి రూ 1 చొప్పున ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు.

### జిల్లాపరిషత్ విరాళం

అక్టోబరు 30 తేదీన జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో తక్షణమే రు 5,500 లు ఇచ్చుటకు తీర్మానించారు. ఆ తరువాత నెలసరి రు 800 లకు గౌరవ వేతనాలు ఇచ్చుటకు నిర్ణయాన్ని అనేక మంది ప్రకటించారు. శ్రీమతి మూల్పూరి చుక్కమ్మ బంగారపు ఉంగరాన్ని సమర్పించారు

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. సత్యన్నారాయణచౌదరి తమ జీతంలో కొంత వంతు రక్షణనిధికై ఇవ్వదలచినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆఫీసు సిబ్బంది, స్టేట్ బ్యాంకు ఏలూరు బ్రాంచి సిబ్బంది జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఒక రోజు జీతాన్ని ఇవ్వడానికి అంగీకారం తెలిపారు (వి.వి.)

### పిఠాపురంలో

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో అక్టోబరు 30 న జరిగిన ఊరేగింపులో స్థానిక కె యస్ యస్ స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ సభ్యులు, రిక్షా కార్మిక సంఘము, వర్తక, దర్జీపనివారల సంఘములు పాల్గొన్నాయి.

అన్ని అంగళ్లు, కాఫీహోటళ్లు, తదితర వ్యాపార సంస్థలన్నీ మూసివేశారు. ఊరేగింపు అనంతరం మునిసిపల్ ఓపెన్ థియేటర్ లో జరిగినబహిరంగ సభకు శ్రీ మానవభూషి భావనాచారిగారు అధ్యక్షత వహించారు. ప్రఖ్యాత రచయిత శ్రీ పొట్టిపాటి నరసింహశాస్త్రి సభను ప్రారంభించారుశాసనసభ్యులు శ్రీ ఆర్. వి. బి. సీతారామస్వామి (భావన్న), రాష్ట్ర ప్రజాపార్టీ నాయకులు మాజీ శాసన సభ్యులు శ్రీ పేరేటి తిమ్మరాజు, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోయల్ల నూర్యనారాయణమూర్తి ప్రముఖ అభ్యుదయ కవి ఆవంత్సి సోమసుందర్ గార్లు చైనా దుర్నయను తీవ్రంగా నిరసిస్తూ ప్రసంగించారు ఇంకా పలువురు ప్రసంగించారు.

సర్వారాయ టెక్స్‌టైలు కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వడ్లమూరి లక్ష్మణస్వామి గారు మాట్లాడుతూ పిఠాపురం పంచదార కార్మిక సంఘం సుమారు రు. 1,600 లను, కాకినాడ నూలు మిల్లు కార్మిక సంఘం సుమారు రు. 1,800 లను యివ్వ నిశ్చయించినట్లు తెలిపారు. సర్వ పక్షాలు సమైక్యంగా ఈ ఒక్క రోజు సేకరించి సుమారు రెండు వేల రూపాయలు వసూలు చేయగలిగినందుకు ధన్యవాదాలర్పించారు సభలో పౌర రక్షణ సమితికి కార్యవర్గం ఎన్నుకోబడింది

### రాజమండ్రిలో

రాజమండి పట్టణ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు, జిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ సుబ్బారావు చెల్లారావుగారి అధ్యక్షతను నవంబరు 1న బహిరంగ సభ జరిగింది. సభలో కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి, శ్రీ ఏలూరి సూర్యారావు, శ్రీ వరదా బ్రహ్మానందం, శ్రీ చెల్లారావు గారలు మాట్లాడారు.

చైనా దురాక్రమణను నిరసిస్తూ, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి భారతదేశం చేసిన సూచనలను చైనా అంగీకరించాలని తీర్మానించారు.

తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మారిశెట్టి పాపాజీ అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో, రాజమండ్రి విద్యార్థులు శ్రీ దామెర్ల వెంకట్రావుగారి అధ్యక్షతను జరిపిన సభలోను చైనా దురాక్రమణను ఖండిస్తూ తీర్మానించారు.

### తణుకులో అఖిలపక్ష కమిటీ

ప్రముఖ వృద్ధదేశభక్తులు శ్రీ చెరుకూరి నరసింహం పంతులుగారి అధ్యక్షతను తణుకుపుర మందిరంలో అక్టోబరు 29 న బహిరంగసభ జరిగింది.

పలువురు వక్తలు చైనా దురాక్రమణను ఖండిస్తూ మాట్లాడారు. దేశరక్షణ నిధి వసూలు చేయుటకు ఒక అఖిలపక్ష కమిటిని శ్రీ చెరుకూరి నరసింహం పంతులుగారు అధ్యక్షులుగాను, శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి, యం. యల్ సి, శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ ఎం.ఎల్ ఏ శ్రీ వంశా సత్యనారాయణ (ఎం ఎల్ ఏ) శ్రీ వి వి యస్ శర్మ, శ్రీ టి. సూర్యారావు, శ్రీ పతిపాడ నరసింహమూర్తి (కమ్యూనిస్టులు) శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి, శ్రీ తోట సుబ్బారావు శ్రీ చేకూరి వెంకటాచారాజు (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ యర్రమిల్లి నరసింహారావు, శ్రీ ఎన్. మృత్యుంజయరావు (కాంగ్రెసు) శ్రీ శ్రీ రేణి రామారావు, శ్రీ సుందరపు కామేశ్వరరావు (సోషలిస్టు) శ్రీ కాట్రావులపల్లి సుబ్బారావు, (ప్రధాన కార్యదర్శి) తల సంఘం (శ్రీ యామిని సత్యనారాయణగారు పట్టణంలోనున్న బార్ అసోసియేషన్, మెడికల్ కౌన్సిలు, రిజిస్టరు ప్రజా సంఘాలు నుండి ఒక్కొక్క ప్రతినిధి చొప్పునవేసుకొంటూ కమిటీని ఏర్పరచారు సభలో ఎలుపురు నిధి: విరాళాలు యిచ్చారు. ఇదే అదునుగా తీసుకుని ధరలు పెంచకుండా చూచుటకు ఒక కమిటీ వేయుటకు తీర్మానించారు.

### కావలిలో

చైనా దురాక్రమణ దుర్నయనిరసిస్తూ అక్టోబరు 31 న యువజన ప్రదర్శనలు జరిగాయి. స్థానిక కళాశాల విద్యా

(మిగతా 4 వ పేజీలో)

# కోడూరు పరపతి సొసైటీ అధ్యక్షుని అక్రమాలు

## నిర్ణీతమయిన ధరకు మించి ఎరువులమ్మి అక్రమంగాసుమారు పదివేలరూపాయల సేకరణ

కోడూరు, నవంబరు 4

దివితాలూకా కోడూరు ఎంచాయతీ అధ్యక్షుడు శ్రీ పల్లి శ్రీనివాసరావుగారు ఇలా వ్రాస్తున్నారు.

"కృష్ణాజిల్లాకోడూరు విశాల పరపతి సంఘానికి కోడూరు, లింగాలగడ్డపాలెం, ఉల్లిపాలెం, కొల్లిపాలెం గ్రామాల రైతులకు ఎరువులపంపిణీ అనగిరడ్డ సమితివారు యిచ్చియున్నారు. ఈ ప్రకారం పై గ్రామములకు మొత్తం 8 టన్నులు రసాయనిక ఎరువులకోటా నిర్ణయించబడియున్నది. (కోటాతో నిమిత్తంలేని ఎరువులు కాక) ఇందులో సీజను ఆఖరుకు షుమారు 200 టన్నులు మాత్రమే తెచ్చినారు తెచ్చిన ఎరువులకంట్రోలుధరకుమించిదట్టంగా కేసుగా చిన్నకట్ట 13 రెండురూపాయలు, పెద్దకట్టకు రు 8 50 లు ఎక్కువవేసి అమ్మినారు ఈ పద్ధతికివ్యతిరేకించినఅనేకమంది రైతులకు ఎరువులు యివ్వలేదు వారికు 32 యకరములకు యివ్వవలసియుండగా పెచ్చుధరం ఇవ్వనిదే ఇవ్వమని నిరాకరించినారు అంగుళపై పేరు కృష్ణాజిల్లా కలెక్టరు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, డిప్యూటీ రిజిస్ట్రారు, పంచాయతీ సమితులకు టెలిగ్రాముల ద్వారాను పోస్టుల ద్వారాను తెలియజేసినారు ఈ కారణంగా నాకు సీజనులో ఎరువు ఇవ్వలేదు. చివరకు ప్రజలలో వచ్చిన వ్యతిరేకతను తట్టుకొనలేక నాకు 16 బస్తాలు రావలసివుంటే 6 బస్తాలు మాత్రం కార్యదర్శి ఒత్తిడితో వ్రాసినారు. దానిపైవారి పార్టీవారు అందరి వద్ద పెద్దకేటు వసూలుచేశారు ఇప్పుడు మామూలురేటుకు ఎందుకిస్తున్నారని, వ్యతిరేకించి, లోగడ వసూలుచేసిన సొమ్ముకు సరైన సమాధానం చెప్పువరకు ఆమోనియా తీయడానికి వీలులేదని గోడవునుకు రెండవ తారీఖు వేసినారు సొసైటీ ప్రెసిడెంటు చేయు నదిలేక పోలీసుకు రిపోర్టుచేసి తాళములు తీయించి ఆ మోనియా పంచవలసి వచ్చింది

ఈ సొమ్ము ఏజైనా గ్రామ ఉపయోగమునకు ఉపయోగించవలయునని కొంతమంది స్థానిక కాంగ్రెసువారు మాజీ పార్లమెంటు సభ్యులు కృష్ణారావుగారివద్దకు వెళ్ళగా అక్టోబరు 21 వ తేదీన వారు కోడూరుపాడుకువచ్చి అన్నం భావనారాయణగారి యింటివద్ద సమావేశము ఏర్పాటు చేయించినారు ఆ సమావేశములో సొసైటీప్రెసిడెంటు అవసరంగా వసూలు చేశిన సొమ్ము రు. 9500/- లని సొసైటీ అధ్యక్షుడు అంగీకరించినాడు, కాని, ఈ సొసైటీకి తమను మేనేజిమెంటుగా నామినేట్ చేయించుకొనుటకు హైదరాబాద్‌లో వాల్గుచేలు అయినవనీ, మీరుతెలిపినా ఖర్చులు అయినవనీ, అన్నీ లెక్కచెప్పుటకు నిరాకరించినారు

శ్రీ కృష్ణారావుగారు చేయునదిలేక వెళ్ళుటకు లేచినారు యింతలో పూర్తబోయిన రామయ్యగారు మీరు తగరులు పడటం కుదిక్కి రోడ్డుకు చేసు డబ్బు యిస్తానని, డబ్బు అంతా సొసైటీ ప్రెసిడెంటు తినివేసినా పార్టీలో చీరీలువస్తదని సర్దుబాటు చేసుకున్నారు

కాంగ్రెసు రోపున్ను అవకాశవాదాన్ని అవకాశంగా తీసుకుని సొసైటీ ప్రెసిడెంటు మరికొంతమంది మరల సొసైటీ సభ్యులకు సెంటల్ బ్యాంకు వారిచే రు 50,000/ లు అప్పులు ఇప్పుటకు పుంజూరు చేసినారు ఈ అవకాశంను ఉపయోగించుకుని లోగడ ఎరువులలో తిన్న సొమ్ము చాలక 100 కి 2-00రూపాయలు అక్రమంగా మినహాయించుచున్నారు. తిరుగు ఫిరపిట్టు పేటతో రెండు రూపాయలు సొసైటీకి జమకట్టుకున్నారు. ఈ రకంగా చివరకు బ్యాంకువారు యిచ్చే సొమ్ముకుకూడా 100 కి 1/-రూపాయి వడ్డీ దాదాపుగా అవుతుంది. ఇది అన్యాయం అన్న వారికి అసలు అప్పు యివ్వమనీ, మీరు వద్దన్నారని తిప్పి పంపుతామని బెదరించుచున్నారు. ఈ విషయం పై అధికారులకు తెలియజేయబడినది అన్నింటికన్నా మించిన ఘోర్తరి మరొకటి జరిగింది 24-10-62న యిస్మాయిల్ పేట గ్రామస్థుడు పాదాల శేషయ్యగారికి రు 80/- అప్పు మంజూరు అయినది ఇస్తామని సొసైటీలో కావలసిన బాంకు అన్నింటిమీద సంతకములు చేయించుకుని రెండు లోగడ మావాళ్ళకు బాకీపున్నావటు, అందుకు మినహాయించుకుంటున్నామని ప్రెసిడెంటు తెలిపివేసి చివరకు పోలీసు జోక్యంతో డబ్బు యిపించినారు. ఇంకా దిగుబాటు గావున్న అనేకమంది రైతులకు 100 కి 2/- రూపాయలు మినహాయించుకుని గాని యివ్వమని తిప్పిపంపుచూ తాము వచ్చి వారం రోజులైనా యింకా సరంయందికి ఇవ్వలేదు ప్రభుత్వమువారు వెంటనే తగిన చర్యలు తీసుకుని పై సొసైటీవారిని తొలగించి సొసైటీకి ఎన్నికలు జరపవలయునని, పై జరిగిన అన్యాయాలను విచారింప చేయాలని ఇప్పటి ప్రజానీకం కోరుచున్నది."

# కుష్ఠువుల డాక్టరుగారిరాక!

## మా డాక్టరుగారగు, వైద్యశ్రీ గ్రంథే రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

నెల్లూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, బరంపురం, తుని, వరంగల్, హైద్రాబాద్, అనంతపురం, మద్రాస్ పట్టణములరాక!

ప్రజలకు హెచ్చరిక!

ఈమధ్య మాడాక్టరుగారి కమ్యుడనని ఒక మహమ్మదీయుడు నలగొండజిల్లాలోను, డాక్టరుగారి గురువుగారు మా గురువుగారు ఒకరే అని, ఒక మహమ్మదీయ వృద్ధుడు కడపజిల్లాలోను అడాక్టరుగారు మా శిష్యులని ఒక బ్రాహ్మణుడు గుడివాడలోను, ఒక బ్రాహ్మణుడు గుంటూరు జిల్లాలోను వ్రజలను మోసగించినట్లు, మాకు వార్తలు వచ్చినవి. ఇలాంటి వంచకులను నమ్మి మోసపోవలదని ప్రజలను హెచ్చరించుచున్నాము.

8-11-62 గురువారము,
9-11-62 శుక్రవారము
రూం. నెం. 21, గోకుల్ బృందావన్ హోటల్, నెల్లూరు

11-11-62 ఆదివారము
12-11-62 సోమవారము
రూం నెం 8, మోడరన్ హిందూ హోటల్ (విశ్రాంతి భవనం), పాత్రుడోర్, విజయవాడ,

13—11—62 మంగళవారము
రూం. నెం 2, వసంతమహల్ (శాంతి), (పెద్దవంతెన ఎదురుగ) ఏలూరు

15-11-62 గురువారము; 16-11-62 శుక్రవారము
హనుమాన్ టాకీస్, రాజమండ్రి

18—11—62 ఆదివారము
"రాజా క్వార్టర్సు", అరిపురం జంక్షన్, వాల్తేరు R S.

19—11—62 సోమవారము
జి వి పి. శెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్‌సమీపంలో, బరంపురం (ఒరిస్సా)

21—11—62 బుధవారము
శ్రీ సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని.

23—11—62 శుక్రవారము
రూం. నెం 5, యూనిక్ లాడ్జింగ్, హనుమకొండ-(వరంగల్)

25-11-62 ఆదివారము; 26-11-62 సోమవారము
రూం. నెం 17, శంకరశేషా హోటల్, అప్పుల్‌గంజ్, (గౌలిగూడ ఉమన్ దగ్గర) హైద్రాబాద్.

28—11—62 బుధవారము
శాంతి నివాస్ రిపైరింగ్ రూమ్సు, (విశుర బిల్డింగ్స్) అనంతపురం.

30-11-62 శుక్రవారము; 1-12-62 శనివారము
ఉడ్‌ల్యాండ్స్ హోటల్, 1/23 ఎడ్వర్డు ఇలియట్‌రోడ్, సైదాపూర్, మద్రాసు - 4, ఫోన్ నెం. 086481

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు సపుంసకత్వము, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము

# రేడియో

గురువారం, నవంబరు 8
ఈ 1884, కార్తీక 17

## విజయవాడ

857.1 మీ (840 కిలోసై.)

ఉదయం. 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: శివపంచాక్షరీ నక్షత్రమాల, శివనామావళ్యష్టక శ్లోకములు. ఎస్. పి సత్యనారాయణ, బి. లక్ష్మి; 6-55 ప్రసార తరంగిణి, 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఎస్. కల్యాణరామన్, 8-0 ఆం. వా: 8-15 హిం. వా, 8-30 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి క్లారినెట్, 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రామ్రి గానం, 11-40 మా॥ పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం: ఎ సీత, ఎ సత్యవతి, 12-30 కార్మికుల కార్యక్రమం (హైదా. రి.), 1-0 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి క్లారినెట్; 1-30 గాన సుధ, 1-50 తె వా, 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తె.వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 యక్షగానం (హైదా రి), 8-30 ఆంగ్ల మున (ఢిల్లీ రి). 8-40 కాళిదాసు జాతీయ మహాకవి ఆంగ్లగోష్ఠికి తెలుగు, 9-0 ఆం వా, 9-15 ఫిలిమ్ సంగీతం, 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం (హైదా. రి), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (వి. రి.), 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ (వి. రి.), 7-30 సంగీత పరిచయ కార్యక్రమం, 7-45 భజన్, గీత్, 8-0 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 విజయవాడవలె, 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 మా॥ పాఠశాలలకు (వి. రి), 12-10 మా॥ పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం; 1-0 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్ (భక్తి సంగీతం). శ్రీహరి, బృందము, 1-45 విరాను సంగీతం, 1-50 తె వా; 2-0 హై. బి. వలె, 2-10 ఉ. వా, 2-30 హై. బి. వలె, 2-50 ప్రసారసమాప్తి

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం; 7-0 తె వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 మాళవిశాస్త్రి మిత్రమ్ (సంగీత రూపకం), 8-00 ఆంగ్లమున (ఢిల్లీ రి), 8-40 విజయవాడవలె, 9-0 ఆం. వా, 9-15 ఉ వా, 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం [తెలుగు], 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - బి

69.42 మీ (8655 కిలోసై)

ఉదయం: 6-30 హై. ఎ. వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (62120 కిలోసై)
8-0 హై ఎ వలె, 9-0 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
మధ్యాహ్నం. 11-40 హై ఎ. వలె, 12-10 వి. ఎస్. లక్ష్మీనారాయణ్, 12-30 హై ఎ వలె, 1-0 కాలపాలితిక్షేపి, 1-30 హైదరాబాద్ ఎ. వలె, 2-0 వాతావరణ సూచన, వి. ఎస్. లక్ష్మీనారాయణ్, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 హై. ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె వా. 7-15 గ్రామస్థులకు, 7-30 హై ఎ. వలె, 9-0 ఆం వా, 9-15 ఆంధ్రలో జానపద నృత్య విశేషాలు: డా॥ వి. రామరాజు ప్రసంగం, 9-30 హై. ఎ. వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## మద్రాస్ - బి

211.6 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-45 సుంగళి గానం, 7-0 తె. వా, 7-15 సంగీతమంజరి, 7-30 మ. ఎ వలె, 8-0 ఆం. వా, 8-15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు [తమిళం] (తి. రి.), 12-30 మా॥ పాఠశాలలకు, 1-0 కదంబం, 1-30 ఆం వా, 1-40 గీతమంజరి, 1-50 తె.వా 2-0 మధుర గీతం, 2-10 ఉ॥ పాఠశాలలకు, 2-40 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-0 ఆం. వా; 6-05 ప్రాంతీయ కాయిదిళ్, 6-15 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు [ఆంగ్లం], 6-25 కార్యక్రమ వివరణ [తమిళం], 6-30 హైమవతి త్యాగరాజన్, 7-0 తె వా, 7-15 వేణువు, క్లారినెట్, 7-45 కానం, తానం, పల్లవి, 8-30 శ్రోతలకోసం పాటలు, 9-0 ఆం వా, 9-15 ఆంగ్లమున, 9-25 వాద్యసంగీతం, 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం [తెలుగు] (హైదా. రి.), 10-30 ప్రసార సమాప్తి.

# 'సౌదీదురాక్రమణ ఆగకపోతే అరేబియాలోకి ప్రవేశిస్తాం'

## సౌదీ అరేబియాకు యెమెన్ అధ్యక్షుడు జనరల్ సలాల్ హెచ్చరిక

కైరో, నవంబరు 5

యెమెన్‌పై సౌదీ అరేబియా దురాక్రమణ యింకా కొనసాగి పట్టయితే యెమెన్ రిపబ్లిక్ సేనలు యెమెన్ భూభాగానికి కట్టుబడి వుండబోవనీ, సౌదీ అరేబియన్లు దొంగిలించిన యెమెన్ ప్రాంతాలను తిరిగి రాబట్టుకునేందుకు సౌదీ అరేబియాలోకిదాటి రావల్సి వస్తుందని యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు జనరల్ అబ్దుల్లా సలాల్ నేడు దక్షిణ యెమెన్‌లోని మొక్కా అనే రేవుపట్టణంలో ఒక పెద్దబహిరంగసభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

సలాల్ యింకా యిలా అన్నారు: సౌదీఅరేబియా దురాక్రమణ ఇలాగే కొనసాగితే రక్షణలో యెమెన్ రిపబ్లిక్ సేనలు సౌదీ అరేబియా భూభాగంలోకి ప్రవేశించి దొంగిలింపబడ్డ నిజాన్, జీజాన్ మున్నగు యెమెన్ ప్రాంతాలను తిరిగి స్వాధీనపర్చుకుంటాయి.

"సౌదీ అరేబియా తమవంటున్న నిజాన్, జీజాన్, పహ్యూ, అస్సీర్ టూహామా, అబూ ఆరిష్, సీబియాలు న్యాయంగా యెమెన్‌కు చెందిన ప్రాంతాలు. ఈ ప్రాంతాలు సౌదీ అరేబియా అధికారం క్రింద తాత్కాలికంగా వున్నవి మాత్రమే.

"యెమెన్, సౌదీ అరేబియాలమధ్య శాంతియుత సంప్రతింపులద్వారా మాత్రమే ఈ ప్రాంతాల భవిష్యత్తును నిర్ణయించాల్సివుంది

"అయితే యెమెన్‌పై సౌదీ అరేబియా దురాక్రమణ కైఖరి కొనసాగింది దలచినట్లయితే, అప్పుడు సమస్య మరో రూపం దాల్చుతుంది.

"నేను చెప్పిన మాటలకు అనుగుణంగా చర్యలు తీసుకోవలసిందిగా యెమెన్ సాయుధ దళాలకు నేను తగిన ఆదేశాలిచ్చాను.

"భవిష్యత్తును అటో ఇటో తేల్చే ఈపోరాటంలో పాల్గొనడానికి ప్రజలు సిద్ధంగా వుండాలి. జాతీయ రక్షణ దళాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో చేరాలి.

"మనం ఈ పోరాటంలోఒంటరిగా వున్నామని యెమెన్ ప్రజలు భావించరాదు. శాంతి కాముక దేశాల ప్రజలందరి సహకారం, ముఖ్యంగా విశ్వ అరబ్ రిపబ్లిక్ సహకారమూ మనకు వుంది. అరబ్ రిపబ్లిక్ ఈ విషయంలో మనకు సర్వం సహాయపడుతుంది."

## నారాయణఖేడ్ మున్సిపాలిటీ

హైదరాబాద్, నవంబరు 5

మెదక్ జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ బోర్డు కమిటీకి గల 12 స్థానాలలో 11 స్థానాలకు స్వతంత్రపార్టీ తన అభ్యర్థులను నిలబెట్టింది. జనరల్ ఎన్నికలలో స్వతంత్రపార్టీ, ఇక్కడి శాసన సభా స్థానాన్ని గెల్చుకున్నది (వి వి)

# భారత్‌కు పశ్చిమ జర్మనీ మద్దతు

## పశ్చిమ జర్మనీ ప్రధాని డా॥ అడినోవర్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 5

భారతదేశంపై చైనా దాడి భారత దేశానికేగాక, స్వేచ్ఛాప్రపంచం మొత్తానికే తీవ్రమైన ప్రమాదంగా తాము భావిస్తున్నామని, పశ్చిమ జర్మనీ ప్రధానమంత్రి డా. అడినోవర్ భారత ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

సరిహద్దు తగాదాపై శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖకు డా॥ అడినోవర్ యీ జవాబు పంపారు. ఈ లేఖను భారత దేశంలోని పశ్చిమ జర్మనీ రాయబార జి. యఫ్ డక్‌వైట్జ్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూకు అందజేశారు.

పశ్చిమ జర్మనీ ప్రజలు, భారతదేశ ఉత్తర సరిహద్దుల్లో చైనా జరిపిన దురాక్రమణను ఖండిస్తున్నారని డా॥ అడినోవర్ ఈ లేఖలో పేర్కొన్నారు.

# మధ్యవర్తిత్వం నెరపే భావం ఇండోనేషియాకు ప్రస్తుతం లేదట

జకార్తా, నవంబరు 5

భారత - చైనా దేశాల మధ్యగల సరిహద్దు సంఘర్షణను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం నెరపాలన్న అభిప్రాయానికి ఇండోనేషియాకు లేదని, ఆదేశ విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో అన్నట్లు అంటారా వార్తా సంస్థ తెలుపుతోంది

ఉభయదేశాల అభిప్రాయాల్లోఅంగీకారానికి ప్రాతిపదికగా వుండే అంశాలు తేలనప్పుడు ఇండోనేషియా యత్నించేయడంవలన లాభం లేదని ఆయనన్నారు.

భారతి రాయబారి శ్రీ ఎ. వి

# గుంటూరు జనరల్ ఆస్పత్రి ఎంప్లాయీస్ యూనియన్ వార్షికసభ

గుంటూరు, నవంబరు 5

"ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, గుంటూరు బ్రాంచి సప్తమ వార్షిక సమావేశం ఇటీవల శ్రీ కొన్నలగడ్డ జోషి (అడ్వొకేట్) గారి అధ్యక్షతను జరిగింది ఈ సమావేశానికి పట్టణ కార్మిక నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య, ఎం.ఎల్.ఎ, గుంటూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ పరుచూరి శేషారావుగార్లుహాజరయ్యారు. శ్రీనాగయ్యగారు అంతర్జాతీయ కార్మిక పోరాట విజయాలను, సోషలిస్టు దేశాలలో కార్మికులు సాధిస్తున్న అభివృద్ధిని గూర్చి వివరించారు.

కార్యదర్శి వార్షిక నివేదికలోని కొన్ని అంశాలపై శ్రీ జోషి గారు మాట్లాడుతూ, గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు పరిపాలన ప్రజలకు, పనివారలకు పనికి రానిదిగా తయారైందని అనేక ఉదాహరణలతో వివరించారు.

ఆ తరువాత కార్యదర్శి నివేదికను సభ్యులు చర్చించి జమాఖర్చులతో సహా ఏకగ్రీవంగా ఆమోదించారు. క్రింది తీర్మానాలు చేశారు.

"ప్రభుత్వ ఉత్తరువులను, పనివారల సంఘ ప్రతినిధులతో కుదుర్చుకొన్న ఒప్పందాలను గౌరవించి వాటిని దీర్ఘకాలంగా అమలు జరుపక, పనివారలను ఆర్థికంగాను, మానసికంగాను అనేక నష్టాలకు గురిచేయడమే గాకుండా, ఇంకా అనేకమంది ఇతర అక్రమ చర్యల ద్వారా కూడా సూపరింటెండెంటు పాలన ఘోరంగావుంది. పనివారలలో చీలికలుపెట్టి వారి విశ్వసతతో దలగాటమాడడమూ, ఆశ్రిత పక్షపాత వైఖరితో వ్యవహరిస్తూనూ ఎన్లాయిమెంటు కార్డులతోనూ, సీరియారిటీతోనూ నిమిత్తం లేకుండా ఉద్యోగాలు, ప్రమోషన్లు ఇవ్వడమూ మామూలయింది మరవాడు చినిపోగా ఖాళీ స్థానాలలో తనఆశ్రితులయిన ఆడవారిని నియమించడము వెంపలగు దట్టమైన పద్ధతులను అనుసరించుచున్నారు. దీనితోపాటు గైరిజర్ పైటింగ్ వర్క్సు లూధియానా లాటరీ కంపెనీతో సంబంధాలు పెట్టుకొని నిర్బంధంగా లూధియానాకు పనిశాఖవాలను అంటగట్టి వ్యాపారము సాగించడము చేస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంటు పరిపాలన అరాచకంగా పరిణమించింది. ఇది మాత్రమే గాకుండా సంఘ ఆదేశాలుసారం కార్యదర్శిగా తా నిచ్చిన ఒక ప్రకటనను ఆధారంచేసుకొని క్షమతో శ్రీ కె. ప్రసాదరావుగారిపై తీసుకొన్న శిక్షణా చర్యను వెంటనే రద్దు చేయించాలని 1961 జూలైలోనూ, 1962 సెప్టెంబరులోనూ ఆంధ్రప్రదేశ్ లేబరు కమీషనరు సమక్షంలో జరిగిన ఒప్పందాలను అమలు జరిపించాలని ప్రభుత్వాన్నాశ్రద్ధిస్తున్నాం"

ఈ క్రిందివారు నూతన కార్యవర్గంగా ఎన్నికయ్యారు

శ్రీ కె. జోషి (అధ్యక్షులు), శ్రీ యం వెన్ని, శ్రీమతి డి కోరమ్మ (ఉపాధ్యక్షులు), శ్రీ కనపర్తి ప్రసాదరావు (కార్యదర్శి), శ్రీ జి సుబ్బారావు, శ్రీ డి. జి. ప్రకాశం (సహాయ కార్యదర్శులు), శ్రీ పి తిరుపాలు (కోశాధికారి), మరి 12 మంది కార్యవర్గ సభ్యులు. (వి వి.)

పంతో 3 గంటలపాటు భారత - చైనా సరిహద్దు సమస్యను గురించి చర్చించిన పిదప శ్రీ డాక్టర్ సుబాంద్రియో ఈ ప్రకటన చేశారు.

పెదపులివర్రు, అక్టోబరు 31

పెదపులివర్రు హైస్కూలు పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం ఇటీవల శ్రీ జి వాళీశ్వరరావు గారి అధ్యక్షతను జరిగింది. ముగ్గురు బీదవిద్యార్థుల స్కూలు జీతం చెల్లించాలని నిర్ణయించారు. 1962-63 సంవత్సరానికి శ్రీ కొల్లూరు భాస్కరరావుగారు అధ్యక్షులుగా ఒక కమిటీని ఎన్నుకున్నారు.

# గ్రామగ్రామానజాతీయరక్షణనిధి

(3 వ పేజీ తరువాయి)

వేటపాలెం పంచాయతీవారు గుంటూరు నిధికుండి రు. 500 లను విరాళంగా యివ్వాలని తీర్మానించారు

వేటపాలెం పంచాయతీ సమితి సిబ్బంది రు 225 లు పంపారు శ్రీ పి. మనోహరం బంగారు ఉంగరం ఇచ్చారు.

### భీమవరం

భీమవరం శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు రూ. 142-90 లను పంపారు.

### భువనగిరి తాలూకా

చైనా దురాక్రమణను ఖండిస్తూ భువనగిరి తురకపల్లి - ఆలేరు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశంలో తీర్మానించారు

చైనా సైనికులను త్రిప్పికొట్టడానికి భారత ప్రభుత్వం తీసుకున్న ప్రతిచర్యను ఈ సమావేశం బలపరచింది.

### పామర్రులో రక్షణ కమిటీ

కృష్ణాజిల్లా పామర్రులో కాంగ్రెసు జనసంఘం, కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలవారు 'విశ్వ భారత రక్షణ సేవా సమితి'గా ఏర్పడి బహిరంగసభ జరిపారు. సభకు శ్రీ నందిపాటి పిచ్చిరెడ్డి గారు అధ్యక్షత వహించారు.

### పోలవరం

పోలవరం వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీవారు ఒక తులం బంగారం పంపించారు.

### గుడ్లవల్లేరు

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు క్లాత్ మర్చంట్స్ ఎసోసియేషన్ వారు రు 801 లు పంపారు.

ఆర్యవైశ్య సంఘంవారు కూడా రు. 116 లు పంపారు

### సాలూరు

సాలూరు వాణిజ్య సంఘంవారు రు 500 లు విరాళం ఇచ్చారు.

### చెన్నూరు

కడప జిల్లా చెన్నూరు గ్రామం ఉపాధ్యాయులు, యువకులు ప్రతి యింటికి, అంగళ్లు హోటళ్లు తిరిగి రు 212-50 లు వసూలు చేశారు రు 212-00లు వాగ్దానాలు వచ్చాయి మొత్తం రు 500-00 లు వసూలుచేసి పంపవలయునని ప్రతిజ్ఞ చేశారు.

### వీరవాసరం

ప. గో. జిల్లా వీరవాసరం జిల్లా పరిషత్ హైస్కూల్ కండక్టర్ పాఠశాల సిబ్బంది ఉద్యోగస్థులందరి జాతీయ రక్షణనిధికి తమ నెల జీతమునుండి ఒకరోజు వేతనము ఇచ్చారు.

### తణుకు

తణుకు ప్రెండ్స్ యూనియన్ క్లబ్‌వారు సభ్యులనుండి రక్షణనిధికి వసూలైన రు 116/- లున్నూ, శ్రీ సి. జనార్దనాచారిగారిచే ఇవ్వబడిన ఒక అరకాసు బంగారపుటుంగరమున్నూ, మొదటి దఫాగా రక్షణనిధికి పంపుటకు తీర్మానించారు. కొందరు సభ్యులు రక్తదానముచ్చుటకు, కొందరు స్వచ్ఛంద సైనికులుగా పనిచేయుటకున్ను నిశ్చయించుకున్నారు.

### మందస

మందసాలో జాతీయ రక్షణనిధి సేకరణకు ఒక కమిటీ ఏర్పడింది. మొదటిసారి రు 600 లు వసూలుచేసి పంపారు. సమితి ఉద్యోగులు మరొకరోజు వేతనం ఇవ్వ నిర్ణయించారు.

### వెంకటగిరి

నెల్లూరుజిల్లా వెంకటగిరి ఆర్. వి. యం. హైస్కూలు ఉపాధ్యాయులు ప్రతి నెలా ఒకరోజు వేతనం పంపాలని నిర్ణయించారు.

### విజయవాడ

విజయవాడ గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ టీచర్లు రు 284-84 పంపించారు విజయవాడ పట్టణ రజక సేవా సంఘంవారు రు. 167-50 పంపిరి.

### రామచంద్రపురం

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం జీవితబీమా కార్పొరేషన్ ఉద్యోగులు రు 128 లు పంపించారు

ఎలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులు ఒకరోజు వేతనం ఇచ్చారు.

### గుంటూరు

ఆంధ్రాట్రేడ్ జెనరల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ గుంటూరువారు రు 116 లు శ్రీమతి వలివేటి నాగేంద్రమ్మగారు రు 10 లు పంపించారు.

### మంగళగిరి

మంగళగిరి ప్రభుత్వ టి. బి. హాస్పిటల్ సిబ్బంది రు. 801-55 పంపించారు. ఆ గురు సభ్యులు రక్తదానంచేశారు.

### బందరు

బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి శ్రీ సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై చైనాదురాక్రమణను నిరసిస్తూ, తీర్మానించారు జేశక్షణ చర్యలను బలపర్చుటకు రెండు ఉప సంఘాలను నియమించారు.

### ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మునిసిపల్ అధ్యక్షులు శ్రీ రామచందర్ రావు పైకాజీ, అక్టోబరు 27 న జరిగిన మునిసిపల్ సమావేశంలో ఐదు తులాల బంగారం, శ్రీ రఘునాథరావు మసాదె గారు అర్థతులం బంగారం విరాళంగా ప్రకటించారు. ఎక్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ అనుదయ్యగారు కార్యదర్శిగా ఒక కమిటీని ఎన్నుకొన్నారు. పట్టణంలో వసూలుచేసిన డబ్బును ప్రధానికి పంపతీర్మానించారు.

### దుబ్బాక

మెదక్ జిల్లా దుబ్బాక బ్లాక్ సమితి సభ్యులు రూ. 175 లు రు. 10 లు విరాళం ప్రకటించారు.

శ్రీయుతులు బి ఆనంతరాములు, యస్ రామరాజు, పైడిపల్లి భద్రయ్య, చాపా చిన భద్రయ్య, పాడపాటి నారాయణగార్లు తలా రు. 5 లు ఇచ్చారు

పైరాలో ఈనెల 3 వ తేదీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజా నాగభూషణంగారి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో జాతీయ రక్షణ నిధికి విరివిగా విరాళా లివ్వవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీ పాతులూరి సంపత్కుమార్ గారు ఒక్క తులం బంగారాన్ని విరాళం ప్రకటించారు. శ్రీ కొమ్మనబోయిన వెంకటేశ్వర్లరావు, ముప్పాళ్ళి నరసు బుచ్చయ్యలు ఒక ఉంగరాన్నీ, శ్రీ లగడపాటి లక్ష్మీనరసయ్య, పావులూరి నరసు బంగారాన్నీ, విరాళంగా పంపుటకు వాగ్దానం చేశారు శ్రీ లక్ష్మీనరసయ్య రక్తదానం చేయగలమని ప్రకటించారు. సమావేశంలో ఈ దిగువ కాంగ్రెస్ అభిమానులు తలా రు 10 లు విరాళం ప్రకటించారు.

శ్రీయుతులు నంబూరి కాంతారావు, చింతలపూడి శ్రీమహావిష్ణు, డాక్టరు డి సీతారామయ్య, బొగ్గుల మునిరెడ్డి, బొగ్గుల వెంకటరెడ్డి, రాయల నాగభూషణం, రంగా నారాయణ, మిట్టపల్లి నాగభూషణం, కాజా నాగభూషణం, కాటేపల్లి సుబ్బారావు, పాన్నపల్లి సుబ్రహ్మణ్యం, బండారు కిబ్బయ్య, బొర్రా భద్రయ్య, జంగా భద్రాచలం.

ఈ దిగువవారు ఐదేసి రూపాయలు విరాళం ప్రకటించారు.

శ్రీయుతులు కొడుమూరి అప్పయ్య, యండ్రపూడి రామచంద్రరావు, పరికొండ రామచంద్రరాజు, రాయల నారాయణ.

సోమవరం గ్రామ కాంగ్రెస్ కమిటీ పక్షాన రు 20 లు విరాళం పంపుతామని ప్రకటించారు.

### దుబ్బాక

మెదక్ జిల్లా దుబ్బాక బ్లాక్ సమితి సభ్యులు రూ. 175 లు

### వెంకటాయపాలెం

వెంకటాయపాలెం ప్రాథమిక పాఠశాల బాలబాలికలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు లిపి రు. 36 లు పంపారు.

### హనుమాన్ జంక్షన్‌లో నిధి వసూలుకు కమిటీ

హనుమాన్ జంక్షన్, నవంబరు 2

ఈరోజున యిచటగల అన్ని రాజకీయ పార్టీలవారు వివిధ వ్యాపార సంస్థలవారు సమావేశమై జాతీయ రక్షణ నిధి సేకరణకు 30 మంది సభ్యులతో ఒక అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేశారు.

స్థానిక పొలిటికల్ పబ్లిసిటీ సర్కిల్ సిబ్బంది, వారి అధికారి శ్రీ డి. నారాయణరావు ద్వారా రు. 116 పంపారు.

అప్పరదు పంచాయతీ తరపున రు. 116, అన్నే వెంకటేశ్వరావు అండ్ కో, రు 58, శ్రీ అలపాటి లక్ష్మయ్య రు. 25, శ్రీ జే పోతిరాజు రు 25, శ్రీ డి జక్రయ్య రు 3, శ్రీ యస్ సీతారామస్వామి రు 25, శ్రీ చిలసాని రాఘవరావు రు. 14. శ్రీ కృష్ణ హోటల్ వర్క్స్ ప్రొప్రైటర్ సిబ్బంది కలిసి రు 15, శ్రీ జి నాగేశ్వరావు, రు 10 పంపుతామని వాగ్దానం చేశారు. ఈ మొత్తాలేగాక మరో రు.116లు వసూలుచేసి పంపాలని కమిటీవారు తీర్మానించారు

డాక్టర్ నండూరి వెంకటేశ్వరరావు (ఆకుగోలను) గారు నెలకు రు 80 లు చొప్పున పంపగలమని చెప్పారు. అవసరమైనచో తాను కూడా రక్షణ సైన్యాలకు వైద్య సహాయం చేయగలనని, సైనికులుగా కూడా పాల్గొంటానని తెలియజేశారు.

డాక్టర్ కోనేరు వెంకటరంగారావుగారు ప్రతి నెల రు 50 లు విరాళంగా యివ్వగలమని వాగ్దానం చేసారు రక్షణ సైన్యాలకు ఉచితంగా వైద్యసహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

### పాతపోలవరం

పాతపోలవరం యువజనసంఘం చైనాదురాక్రమణను ఖండిస్తూ తీర్మానించింది

# భారత - రష్యా సంబంధాలు సహజీవనానికి నిదర్శనం

## సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్ ప్రశంస

మాస్కో, నవంబరు 5

భారతదేశం, సోవియట్ రష్యా మధ్యగల సంబంధాలు శాంతియుత సహజీవన సిద్ధాంతం జయప్రదంగా అమలు జరగడానికి దక్కిన నిదర్శనమని సోవియట్ రష్యా అధ్యక్షుడు బ్రెజ్నెవ్ కొనియాడ ప్రకటించారు.

సోవియట్ రష్యాలో, కొత్తగా నియమించబడ్డ భారత రాయబారి శ్రీ టి. యం. కౌల్ నేడు, క్రెమ్లిన్‌లో సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నెవ్‌కు తన అధికార పత్రాలు దాఖలు చేసిన అనంతరం, బ్రెజ్నెవ్ మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

సోవియట్ రష్యా, భారతదేశాల మధ్య సఖ్యత, పరస్పరలాభదాయకమైన సహకార సంబంధాలేర్పడి గత 15 సంవత్సరాలుగా ఈ రెండుదేశాల ప్రజలకు, ప్రపంచ శాంతికీ, ఉపయోగకరంగా బలపడ్డాయని ఆయన వ్యక్తంచేశారు.

సమగ్ర నిరాయుధీకరణ, అణ్వస్త్ర ప్రయోగాలపై నిషేధం, అనుమానకరమైన వలస విధానం మూలుగుట్టుగా నిర్మూలనం కావడం మున్నగు ప్రధాన సమస్యలపై భారతదేశం చేస్తున్న కృషిని సోవియట్ ప్రభుత్వం శ్లాఘిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సోవియట్ రష్యా-భారతదేశాలు శాశ్వత ప్రపంచ శాంతికై పరస్పర సహకారంతో కృషి కొనసాగిస్తాయని బ్రెజ్నెవ్ ఉద్ఘాటించారు.

# ఆంధ్రదేశ నిరసన

(3 వ పేజీ తరువాయి)

ర్థులు, విశ్వోదయ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, కావలి సబ్‌లార్డ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అందరు అధ్యాపకులు షుమారు రెండువేలమంది పైగా అట్టలుపట్టుకొని, నినాదాలిచ్చుకొంటూ వూరేగింపు జరిపారు

అనంతరం కావలి సబ్-జైల్లో ఆవరణలో సభ జరిగింది. శ్రీ రామస్వామి రావుగారు సభకు అధ్యక్షతవహించారు. సభలో వివిధ రాజకీయ పక్షాల తరపున విద్యార్థుల తరపున, అధ్యాపకుల తరపున శ్రీయుతులు రంగయ్య, (యువజన కాంగ్రెసు నాయకులు) సీ. గణపతిరావు (విద్యార్థి ఫెడరేషన్ నాయకులు), డి వి సి నరసింహం (జనసంఘ్), ఆనం సంజీవరెడ్డి ఎం. ఎల్ ఏ, (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) వేమిరెడ్డి అయ్యపరెడ్డి (కాంగ్రెస్, కావలి పంచాయతీ సమితి అధ్యక్షులు) పి వి. సుబ్బారావు (తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి), కే పి. వెంకయ్య (జనసంఘ్) చెంచయ్య (స్వతంత్ర పార్టీ) తోట రామమూర్తి (పి ఎస్ పి), వంగీపురపు రామారెడ్డి (ఎస్ పి.), మునిరెడ్డి పట్టాభిరామిరెడ్డి (కాకాజీ వైస్ ప్రిన్సిపాల్), ఎం మాధవరావు (కళాశాల ఆంధ్రప్రధానాధ్యాపకులు) గార్లు చైనా దురాక్రమణను ఖండించుచూ మాట్లాడారు

జాతీయ రక్షణ నిధికి విరాళాలివ్వమని విజ్ఞప్తి చేయబడింది. పౌర రక్షణ సమితినికూడా ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకొన్నారు. (వి. వి.)

# డిసెంబరులో గుంటూరులో ఐ.ఎల్.టి.డి. మహాసభ

గుంటూరు, నవంబరు 5

ఆంధ్రప్రదేశ్ ఐ యల్. టి. డి. కంపెనీవర్కర్స్ యూనియన్ మహాసభను డిసెంబరు మొదటివారంలో గుంటూరులో జరపాలని అక్టోబరు 30, 31 తేదీలలో శ్రీ జి. యస్ బొలాజీరావు గారి అధ్యక్షతను ఇక్కడ జరిగిన యూనియన్ ఆఫీసు బ్యూరర్ల సమావేశంలో నిర్ణయించారు.

యూనియన్ ముందు మాసేజిమెంటు వుంచిన కీ-ఆర్కైవ్ కేడర్ సమస్యలను చర్చించి యూనియన్ మహాసభలో వాటినిచర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు.

సరిహద్దు వివాదంలో చైనా దురాక్రమణచర్యను నిరసిస్తూ జాతీయ రక్షణ నిధికి రు. 116/- లు పంపుటకు తీర్మానించారు యూనియన్ బ్రాంచీల్లో నూడా యీ నిధికి తమ శక్తికొలదిగ లేకుండా పంపాలని పనిచేస్తున్న డిపోలు, నాన్ సీజనల్ వర్కర్లు ఒకరోజు వేతనం ఈ నిధికి పంపవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

# మైకా ఫ్యాక్టరీలో కార్మికుల నిలిపివేత

గూడూరు నవంబరు 1

గూడూరులో శ్రీ డి. వి కృష్ణయ్య గారి మైకా ఫ్యాక్టరీలో అక్రమంగా కార్మికులను పనినుండి నిలపడం, నిలిపిన కార్మికులకు చట్టప్రకారం చెల్లించవలసిన పరిహారం చెల్లించకపోవటం మామూలయింది. మైకా వర్కర్సు యూనియన్ కార్యకర్తగా పనిచేస్తున్న వెంపూరు వెంకటయ్యను పనినుండి నిలిపివేశారు. ఈ మే మాసములో 12 సంవత్సరములనుండి పనిచేస్తున్నది. గత మే మాసములో కూడా 15 మంది కార్మికులను పని తగ్గిందనే కారణంతో పరిహారం చెల్లించకుండా నిలిపివేశారు. ఇందులో 7 మంది నెల్లూరు లేబరు ఆఫీసరుకు రిపోర్టు చేయగా తమ పేరుతో మైకా ఫ్యాక్టరీ లేదని యజమాని శ్రీ కృష్ణయ్యగారు వాస్తవానికి విరుద్ధంగా చెప్పారు.

# ఎర్నాకులంలో ఆంధ్ర సంఘం

ఎర్నాకులం, నవంబరు 1

ఎర్నాకులం ఆంధ్ర సంఘం సమావేశం అక్టోబరు 28 తేదీన స్థానిక హిందీ ప్రచార సభ హాలులో జరిగింది ఎర్నాకులం, కొచ్చిన్ పట్టణాలలోని పలువురు ఆంధ్రులు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ చేమూరి అంజనేయులుగారు అధ్యక్షతవహించారు ఆంధ్ర సంఘాన్ని పునర్నిర్మాణంచేసి, కేరళ ప్రాంతంలోని తెలుగువారి సాహిత్య సాంస్కృతిక వికాసానికి తోడ్పడ నిర్ణయించారు. ఈ క్రింది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ చేమూరి ఆంజనేయులు(అధ్యక్షులు, శ్రీ పంతులు వెంకటరామశాస్త్రి కార్యదర్శి), శ్రీయుతులు జి యస్ ఆర్. మూర్తి, యస్. హనుమంతరావు, వి యస్. రామ

# యెమెన్‌పై తిరిగి దాడి జరిగితే....

## బ్రిటన్, అమెరికాలదే బాధ్యత కాగలదని యెమెన్ అధ్యక్షుని హెచ్చరిక

కైరో, నవంబరు 5

యెమెన్‌పై తిరిగి దురాక్రమణ జరిగితే అందుకు బ్రిటన్, అమెరికాలదే పూర్తిబాధ్యత కాగలదని యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు బ్రిగేడియర్ అబ్దుల్లా సల్లాల్ హెచ్చరిక చేశారని కైరో వార్తా పత్రికలు నేడు ప్రకటించాయి

యెమెన్‌లో బ్రిటిష్ మంత్రి క్రిస్టోఫర్ - గాంథేస్, అమెరికా దౌత్య ప్రతినిధి నిన్న సల్లాల్ తన కార్యాలయానికి పిలిపించి, తమ ప్రభుత్వాన్ని యీ రెండు దేశాలు గుర్తించాలనే సమస్యకు ఆయన యీ ఇరువురి ముందు ప్రవేశపెట్టినట్లుగా పత్రికలు పేర్కొన్నాయి. ఆ సందర్భంగా బ్రిగేడియర్ సల్లాల్‌పై హెచ్చరిక చేశారని యీ పత్రికలు వ్రాశాయి.

బోర్డాన్, సౌదీ అరేబియా దేశాలు యెమెన్‌పై దాడి చేశాయని సల్లాల్ చెప్పారు.

## అంతర్జాతీయ రెడ్ క్రాస్‌చే క్యూబాకు వచ్చే ఓడల తనిఖీ

జెనీవా, నవంబరు 5

బయటి నుండి క్యూబాకు వచ్చే ఓడలను అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ తనిఖీ చేయడానికి క్యూబా ప్రభుత్వం అంగీకరించిందని అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ నేడిక్కడ ప్రకటించింది.

రెడ్ క్రాస్‌చే నియమించబడే ఇన్స్పెక్టర్లే యీ తనిఖీ కార్యక్రమం నెలరోజుల పాటు సాగుతుందని యీ ప్రకటన పేర్కొన్నది.

## క్యూబాకు విజయం తథ్యం

పెకింగ్, నవంబరు 4

అమెరికా సామ్రాజ్యవాదంపై నేడు జరుగుతున్న పోరాటంలో క్యూబా జయించి తీరుతుందని చైనా ప్రధాన మంత్రి చౌఎన్‌లై నేడిక్కడ చెప్పారు.

ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న ఉత్తర కొరియా వాణిజ్య ప్రతినిధివర్గ గౌరవార్థం జరిగిన విందు సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చౌఎన్‌లై, అమెరికా సామ్రాజ్యవాదంపై క్యూబా ప్రజలు జయపుతున్న నిరోధిత, న్యాయమైనదీ పోరాటాన్ని చైనా దృఢ నిశ్చయంతో బలపరుస్తున్నదని చెప్పినట్లుగా నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

## వచ్చే జనవరి 1 తో అణ్వస్త్ర ప్రయోగాలపై నిషేధం

బెరాసు, నవంబరు 5

వచ్చే జనవరి 1 నాటికి అన్నిరకాల అణ్వస్త్ర ప్రయోగాలను నిలిపివేయాలని బెరాసు ప్రధాన రాజకీయ కమిటీ నేడు సిఫారసు చేసింది.

## ఫెలిక్స్ బండారు నాయకే

కొలంబో, నవంబరు 4

సింహళ ఆర్థిక మంత్రిగా వుండి రెండు నెలల క్రిందట రాజీనామా యిచ్చిన శ్రీ పెలిక్స్ బండారు నాయకే తిరిగి నేడు ప్రభుత్వంలో భోళ్ళు భోలిమోలేని మంత్రిగా చేరారు.

శ్రీ బండారునాయకే ప్రధాన మంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా కూడా పనిచేస్తారు.

## జయప్రకాశ్‌తో కృపలానీ మంతనాలు

పాట్నా, నవంబరు 5

ఆచార్య కృపలానీ కాన్పూరునుండి నేడిక్కడకు వచ్చారు. ఆయన శ్రీ జయప్రకాశ్ నారాయణతోను, జక్కుప్రకాశ్ నారాయణతోను పరిస్థితి పరిణామాలపై మంతనాలు సాగించారు.

## విజయవాడలో క్లబ్‌లపై దాడి

### 28 మంది అరెస్టు

విజయవాడ, నవంబరు 5

విజయవాడలోని గాంధీనగరంలో ఉన్న క్లబ్బులు మూడింటిపై నిన్న సాయంత్రం ఇన్‌స్పెక్టర్ శ్రీ యం లక్ష్మయ్య నాయకత్వాన, పట్టణ డి. యస్. పి. పర్యవేక్షణక్రింద దాడి చేసి 28 మందిని అరెస్టు చేశారు. 150 రూపాయలు కొళ్ళుకొని స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కోర్టులో కేసు పెడతారు.

## బంగారం ధరలో మాంద్యం

అమృత్‌సర్, నవంబరు 5

అమృతసర్ నిపణివిధిలో బంగారం ధర నేడు పడిపోయి నందున 10 గ్రాముల ధర రు105లు అయ్యింది. ఇది గత శనివారంనాటి ధరకంటె రు 15 లు తక్కువ.

వస్త్రాలు, ఆహార ధాన్యాలు, తదితర అవసర వస్తువుల ధరలు కూడా బంగారం ధరతోపాటు పడిపోయి నాయి.

## ఇండియాకు టర్కీ ఆయుధాలు పంపడా?

### పాక్ అభ్యంతరం దృష్ట్యా పాతనిర్ణయంపై పునరాలోచన

అంకారా, నవంబరు 4

పాకిస్తాన్ అభ్యంతరం పెట్టిన దృష్ట్యా భారతదేశానికి, చైనాకు వ్యతిరేకంగా ఆయుధాలు సప్లయి చేయాలన్న టర్కీ తన పాత నిర్ణయాన్ని పునరాలోచించనున్నట్లు అభిజ్ఞవర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

నేడిక్కడ సమావేశం కానున్న మంత్రివర్గ సమావేశం ఈ అంశాన్ని పరిశీలిస్తుంది.

టర్కీ, పాకిస్తాన్లు రెండూ మాజీ బాగ్దాద్ కూటమి, ప్రస్తుత మధ్యాసియా సైనిక కూటమి లో సభ్య దేశాలు.

భారతదేశానికి సైనిక సహాయం చేస్తే, ఈ సైనిక కూటమి బలహీనపడిపోతుందని పాకిస్తాన్ భావించుతున్నదని పత్రికలు ప్రకటించాయి

పాకిస్తాన్ దౌత్యప్రతినిధులు ఇలా అన్నారని టర్కీ పత్రికలు ప్రచురించాయి

"మా దృష్టిలో భారత - చైనా తగాదా చిన్న సరిహద్దు ఘర్షణ మాత్రమే. భారతదేశంపై దండయాత్ర చేయాలన్న తలంపు చైనాకు లేదు. అందువల్ల భారతదేశానికి ఆయుధాలు సప్లయి చేయడమంటే తన అత్యధిక సంఖ్యాక సైన్యాలను పాకిస్తాన్ సరిహద్దులో మోహరించి ఉంచబడి, పాకిస్తాన్‌పై దండయాత్ర చేయడానికి సిద్ధంగా ఉన్న భారత సైన్యాలను మరింత పటిష్టపరచడం చేయడమే అవుతుంది. పాకిస్తాన్‌తో భారతదేశానికి శాశ్వతమైన తగాదా వున్నది.

ఈ పరిస్థితుల్లో భారతదేశానికి ఆయుధాలు సప్లయి చేయడమంటే, టర్కీ ప్రజలతో సోదర సంబంధాలు గల పాక్ ప్రజలను ఆగ్రహావేశాలను చేయడమే"

# బొంబాయి స్టాక్ మార్కెట్లో సంక్షోభం

## సరిహద్దు పరిస్థితి ఫలితంగా వాటాల విలువ పతనం, వ్యాపారం పూర్తిగా నిలుపుదల

బొంబాయి, నవంబరు 5

బొంబాయి స్టాక్ మార్కెట్ ఎక్స్ఛేంజీలో వాటాల ధరలు పడిపోయిన కారణంగా మొత్తం వ్యాపారాన్ని నిలుపుదల చేస్తూ స్టాక్ ఎక్స్ఛేంజీ అధ్యక్షుడు నేడొక ఉత్తరువు చేశారు

అంతకుముందు ఈ వ్యాపారంపైన సరిహద్దు పరిస్థితినిగురించిన వదంతులప్రభావం పడింది ఫలితంగా వాటాల విలువ ప్రతి కొన్ని నిమిషాలకూ పడిపోజొచ్చింది

స్టాక్ మార్కెట్టులో ఈ మార్పు రావడానికి సిపలైన కారణమేమిటో మార్కెట్ నిర్వాహకులకు అంతు చిక్కలేదట

నేటి వ్యాపారం ప్రారంభమైన అర్గంటలోనే తాత్కాలికంగా ఇనుము క్లజింగ్ ధర 121 రూపాయలనుండి 116 రూపాయలకు పడిపోయింది ఇండియన్ బిరన్ (భారతి ఇనుము) ధర 22 రూపాయల 96 న పైసల నుండి 21 రూపాయల 72 న పైసలకు పడిపోయింది. బొంబాయి రంగులధర రు 19-10 నుండి 57-50 కి, అసోసియేటెడ్ కెమెంటు వీలుధరు 146-50 నుండి రు.142-50 లకు పడిపోయాయి అలాగే మరికొన్నింటి ధర కూడ పడిపోయింది

అన్ని వస్తువులపైన మొత్తం మీద 10 శాతం మేరకు నష్టాలు వచ్చాయి

వ్యాపారంలో ఈ అకస్మాత్తు పరిస్థితి తిన్నుముఖం పట్టకపోవడం కనుగొని స్టాక్ మార్కెట్ అధ్యక్షుడు మొత్తం వ్యాపారాన్ని నిలుపు చేశాడు.

## అమెరికా ఆయుధాల 14 వ కోటా చేరిక

కలకత్తా నవంబరు 5

అమెరికా మిలిటరీ విమాన రవాణా సంస్థకు చెందినవిమానం నేటికి నాలుగవ అమెరికా ఆయుధాల 14 వ కోటాతో ఇక్కడికి చేరుకొన్నదని అమెరికా సమాచార సంస్థ తెలియజేసింది.

# 1963-64 లో కేంద్రం రాష్ట్రాలకిచ్చే సహాయంలో కోత

న్యూఢిల్లీ, నవంబరు 5

జాతీయ అభివృద్ధి సమితి చర్చల పర్యవసానంగా, 1963 64 లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకిచ్చే ఆర్థిక సహాయం రు 450 కోట్లనుండి రు 400 కోట్లకు కోత కోయబడనున్నట్లుగా ఇక్కడ తెలియవచ్చింది

పానింగ్ కమిషన్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ మాట్లాడుతూ, ఈ కోతవల్ల ముఖ్యమైన రంగాలలో అభివృద్ధికి దెబ్బ తగలదని చెప్పారు.

# లడక్‌లోని ఒక కీలక స్థానం నుండి భారత సైన్యం ఉపసంహరణ

## ముందు అనుకొన్న ప్లాను ప్రకారమే జరిగినట్లు అధికార ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 5

భారతీయ సైనిక దళాలు లడక్‌లోని ఒక కీలక స్థానమైన దౌలత్ బేగ్ ఓల్డీనుండి "రక్షణకు బాగా అవకాశం వుండే మరో స్థానానికి" అంతకుముందు అనుకొన్న ప్లానుప్రకారమే ఉపసంహరించుకొన్నాయి

దౌలత్ బేగ్ ఓల్డీ కారకోరం కనుమకు సమీపంలోవుంది ఇది భారతీయ భూభాగంలోనే వున్నట్లు చైనావారు అధికారికంగా అంగీకరించివున్నారు 1960 లో చైనావారు చెప్పిన రేఖకు ఇది రెండు మైళ్లు పడమరగా వుంది

ఈ కీలక స్థానంనుండి భారతీయ సైన్యాలు కొద్దిరోజుల క్రిందటనే కొన్ని కారణాలవలన ఉపసంహరించుకొన్నాయి.

భారత అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఆ ప్రదేశాన్ని చైనావారు ఆక్రమించుకొన్నారని తాను అనుకోవడం లేదన్నారు. అయితే చైనావారు ఆ స్థానాన్ని ఆక్రమించుకొని వుంటే వారు కారకోరం కనుమను కంట్రోలు చేయగల మంచి స్థితిలో వుండగలరని అన్నారు. ఇక్కడనుండి పాక్ ఆక్రమిత కాశ్మీరులోకి దారివుంది

1960 మధ్యవు ప్రకారం లడక్‌లో తమవనుకొంటున్న ప్రాంతమంతటినీ యప్పుడు చైనావారు ఆక్రమించుకొన్నట్లు చెప్పబడుతున్నది. తమదనుకొన్నదానికంటే ఒకటి రెండు ప్రదేశాలను అనవసరంగానే ఆక్రమించుకొని వుండవచ్చునా ?

మంగళ్ విమానాశ్రయం కేంద్రం ఇంకా భారతీయుల స్వాధీనంలోనే వుందని భారత అధికారి తెలిపారు.

నేఫా ప్రాంతంలో వాలాంగ్ సమీపంలో భారత - చైనా సైనికుల మధ్య కొద్దిసేపు కాల్పులు జరుపుకొన్నారు.

## చైనా పత్రికలు తెలుపుతున్న వార్తలు

పెకింగ్, నవంబరు 5

భారత-చైనా సరిహద్దుకు సంబంధించిన పరిస్థితి రంగంలో పాంగాంగ్ సరస్సు సమీపంలో భారతీయ సైనికులు చైనా కేంద్రాలపై వారం రోజులుగా కాల్పులు సాగించుతున్నారని చైనా వార్తా పత్రికలు నేడిక్కడ ప్రచురించుకున్నాయి వార్తలు ప్రకటించాయి

చైనా సైనికులు భారతీయ సైన్యాలను త్రిప్పికొట్టడంలేదని ఆ వార్తలు తెలుపుతున్నాయి ఇతర రంగాల్లో స్థితినిగురించి ఆ వార్తలలో ఏమీ తెలుపలేదు

అక్టోబరు 24 వ తేదీన తాను ప్రతిపాదించిన మూడు అంశాల ప్రాతిపదికపై భారత దేశంతో సంప్రతింపులకు చైనా సంసిద్ధతను పునరుద్ఘాటించుతూ ప్రధాని చౌఎన్‌లై గత రాత్రి విందులో చెప్పిన ప్రసంగాన్ని కూడా చైనా పత్రికలు ప్రధానపుటలో ప్రముఖంగా ప్రచురించాయి

"ఆయుధాల కోసం చైనా ఎన్నటికీ లొంగిపోదన్న" మాటలను చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన పత్రిక అయిన పీపుల్స్‌డైలీ ప్రముఖంగా ముద్రించింది.

సరిహద్దులకు భారతీయ అధికారులు సైనికి పాముగిని బాగా అందిచేనూ, 'శతాబ్దాలలో ప్రీస్టుకాల యుద్ధానికి' సహాయతం అవుతున్నారంటూ, బ్రిటిష్ పత్రికలు ప్రచురించిన వార్తలను కూడా చైనా పత్రికలు ప్రచురించాయి.

అయితే క్యూబా సంక్షోభం విషయంపై ఒక ప్రజాభిప్రాయం సాగించుతున్న వార్తలయందు, భారత-చైనా సరిహద్దులకు సంబంధించినవార్తలకు అంతగా ప్రాధాన్యత నియడంలేదు.

## భారత-హంగరీ వర్తక ఒడంబడిక

విశాఖపట్నం, నవంబరు 5

1963 సంవత్సరంలో ఉభయ దేశాలమధ్య జరగవలసిన వర్తకం గురించి హంగరీ, భారత దేశాల మధ్య ఒడంబడిక కుదిరిందని హంగరీ వార్తా సంస్థ నేడు ప్రకటించింది

ఈ ఒడంబడిక ప్రకారం హంగరీ భారతదేశానికి విద్యుదుత్పాదక యంత్రాలనూ, యంత్ర పరికరాలూ, మెషీన్లు, టుటిని మోసే యంత్రాలూ కొయదలయినవాటినీ, మందులనూ, రసాయనాలనూ సరఫరాచేయగలదు భారతదేశం హంగరీకి పశుగ్రాసమూ, జనపనారి, ముడి పత్తిని, అభ్రకము, కోకో పరకులు, తోళ్లు, పొగాకు, కాఫీ గింజలు, తేయాకు, బట్టలు, చేతి పనిగల్లిన పారిశ్రామిక సరకులను పంపుతుంది.

పంజాబ్‌లోని అకాలీ శాసనసభ్యులు రెండు ముక్కలుగా చీలిపోయారు.

## పాగా కార్మికుల రు. 8 వేల విరాళం

### సెలవురోజున పనిచేసి

హైద్రాబాద్, నవంబరు 6

నవంబరు 4 వ తేదీ సెలవురోజున కూడా పనిచేయడంద్వారా ప్రాగా కార్మికులు 8 వేల రూపాయలను రక్షణ నిధికి యిచ్చారు ఆరోజున కార్మికులు, ఉద్యోగులు ఒక్కరు కూడా రాకపోకుండా పనికి హాజరయ్యారు.

రాజస్థాన్ ప్రభుత్వం గ్రామరక్షక దళాలను ఏర్పరచ నిశ్చయించింది.

## మౌలానీ భషానీ నిరాహార దీక్ష విరమణ

ధాకా, నవంబరు 5

పదకొండు రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తూన్న మౌలానా అబ్దుల్ హమీద్ భాషానీ నేడు తన నిరశనదీక్షను విరమించారు ఈయన ప్రస్తుతం రద్దయిఉన్న అవామీలీగ్ నాయకుడు

జనరు రైతులకు సరియయిన ధరలు ముట్టాలనీ, పరదేశపల్ల సష్టపడిన ప్రాంతాల్లో పన్నులను మినహాయించాలని కోరుతూ, ఆయన నిరాహారదీక్ష ప్రారంభించారు.

## కృశ్చేవ్‌కు నెహ్రూ సమాధానం

### భారతవైఖరి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 5

సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు భారత ప్రధాని శ్రీ నెహ్రూ తన జవాబు ఈ వేళ పంపించారని తెలుస్తోంది

వెంటనే పోరును విరమించి, ముందు మరతులు లేకుండా చైనాతో సంప్రతింపులను జరపడానికి భారత దేశం అంగీకరించవలసిన ఆవశ్యకతను గురించి వివరిందుతూ క్రుశ్చేవ్ శ్రీ నెహ్రూకు లేఖవ్రాసినట్లు తెలుస్తోంది

దానికి ప్రధాని నెహ్రూ తన జవాబులో భారతి వైఖరిని పునరుద్ఘాటించారని, 1962 సెప్టెంబరుకంటే తేదీనాటికిఉన్న స్థితికి చైనావారు ఉపసంహరించుకొంటే నేగాని సంప్రతింపులకు తాము ఇష్టపడరని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది

యుగోస్లావియాఅధ్యక్షుడు మార్షల్ టిటోనుండి, ఘనా అధ్యక్షుడు నుక్రుమాలనుండి వచ్చిన జవాబులను విడిగా మంత్రిత్వశాఖవారు పరిశీలించుతున్నట్లు తెలుస్తోంది.

# భారత-చైనాలమధ్య సైనిక ఘర్షణ

## అభివృద్ధినిరోధక యుద్ధోన్మాద శక్తులకు సామ్రాజ్యవాదానికి వినియోగపడుతూందని బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి హెచ్చరిక

సోఫియా (బల్గేరియా), నవంబరు 5

జనచైనా, భారత దేశాలమధ్య సైనిక సంఘర్షణ అభివృద్ధి నిరోధక యుద్ధోన్మాద శక్తులకూ, సామ్రాజ్యవాదానికి మాత్రమే వినియోగపడుతుందని బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి తోడోర్ జివ్కోవ్ నేడిక్కడన్నారని బల్గేరియా వార్తా సంస్థ తెలుపుతూంది

బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ ఎనిమిదవ మహాసభలో జివ్కోవ్ ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు:

"చైనా-భారత దేశాలు తమ తగాదాను శాంతియుతంగానే పరిష్కరించుకొంటాయని మేము ఆశిస్తున్నాం. ఈ మిలిటరీ సంఘర్షణా, భారత - చైనాల మధ్య సంబంధాలు విషమించడం - ఇవి ఉభయ దేశాల ప్రజల ప్రయోజనాలకు ఏ మాత్రం ఉపయోగపడవు అభివృద్ధి నిరోధక యుద్ధోన్మాద శక్తులకు సామ్రాజ్యవాదానికి మాత్రమే ఉపయోగపడతాయి"

అంతర్జాతీయ పరిస్థితులను గురించి జివ్కోవ్ ప్రసావించి, శాంతి కోసమూ, అంతర్జాతీయ అవగాహన కోసమూ చైనా భారతదేశాల సంఘర్షణ ముగియాలని కోరారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"భారత-చైనా ప్రజలు భాత్రృ సమానులైన రెండుగొప్ప ప్రజలు. వివిధ దేశాల ప్రజలమధ్య అవిచ్ఛిన్నమైన శాంతిస్నేహాల కోసం పోరాడటానికి పేరుపడ్డవారు వీరు. అలాంటివారు ఈ సంఘర్షణలో తమ రక్తాన్ని చిందించరాదు"

## 'పరిశ్రమల సత్వరాభివృద్ధియే రాష్ట్ర ప్రభుత్వ విధానం'

### మేక్‌మన్ కంపెనీ కృషిని అభినందించుతూ రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, నవంబరు 5

ఆంధ్రరాష్ట్రంలో పరిశ్రమలను త్వరగా అభివృద్ధి చేయటమే రాష్ట్ర ప్రభుత్వ విధానమనీ, అందువల్ల కొత్తగా పరిశ్రమలు ప్రారంభించే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం, ప్రోత్సాహం యిస్తుందనీ రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఐ జె నాయుడు నిన్న సాయంత్రం యిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ చెప్పారు

మేక్‌మన్ కంపెనీ తయారుచేసిన "టావర్సు టెస్టింగ్ మెషీన్" ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన ఈ సభకు శ్రీ నాయుడు అధ్యక్షత వహించారు.

మేక్‌మన్ కంపెనీ బోర్డుఅధ్యక్షుడు డాక్టర్ సి. యల్ రాయుడు అతిథులకు స్వాగతప్రతిని సమర్పించారు

కంపెనీ డైరెక్టరు శ్రీ హన్నాం విరరాఘవయ్య 1957 లో యీ కంపెనీ స్థాపించిన నాటి నుండి యిప్పటివరకు చేసిన కృషిని వివరించారు అన్నిరకాల వస్తువులను తయారు చేయటం తమ కంపెనీ విధానం కాదనీ, ప్రధానంగా ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్న ప్రధానమైన యంత్రాలను డిజైనుచేసి, తయారుచేయటం తమ విధానమనీ, దీనివలన భారతదేశం స్వయంపోషక మవటమే కాకుండా, విదేశ ద్రవ్య మారకపు యిబ్బందులను కూడా తొలగించుకోవచ్చు నన్నారు.

టెస్టింగ్ మెషీన్లు భారతదేశంలో తమ కంపెనీయే మొట్ట మొదటిసారిగా తయారు చేసిందనీ, దీని ద్వారా రైలు పట్టాల థర్మిట్ వెల్డింగ్ పరీక్ష చేసుటానికి వీలుందనీ, దీనిక్రింద 150 టన్నుల వరకు ఉందనీ తెలియజేశారు

అధ్యక్షులు శ్రీ నాయుడు ప్రసంగిస్తూ, మనదేశంలో అంగులోనూ మన రాష్ట్రంలో మొదటిసారిగా యిలాంటి యంత్రాన్ని తయారుచేసినందుకు మేక్‌మన్ కంపెనీనీ, ముఖ్యంగా ఇంజనీరు శ్రీ బలపతిరావును కొనియాడారు.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పథకాలను వివరించారు. పరిశ్రమల అభివృద్ధికి, నూతన పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తుంద, పారిశ్రామిక వేత్తలు కూడా ప్రభుత్వం పారిశ్రామిక విధానం రూపొందించటంలో సహాయపడాలని కోరారు



1 టావర్సు టెస్టింగ్ మెషీన్



2 డైనమోమీటర్

## హిందీ రచయితల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 5

ప్రముఖ హిందీ రచయితలు, కవులు, పత్రికా రచయితలు శ్రీ బన్సారీదాస్ దర్కుల్వది అధ్యక్షతక్రింద ఇక్కడ సమావేశమై, ప్రస్తుత దేశపరిస్థితుల్లో ప్రజల నుత్సాహపరచడానికి, అందుకు తగిన వాతావరణాన్ని నెలకొల్పడానికి రచనలు సాగించాలని నిర్ణయించారు.

## సహాయాన్ని త్వరితం చేయడానికి ఫ్రెంచి ప్రభుత్వ ఆలోచన

పారిస్, నవంబరు 5

భారతదేశానికి ఫ్రెంచి సైనిక సామగ్రిని త్వరితం చేయవలసిందిగా భారత ప్రభుత్వం కోరిన కోరికను ఫ్రెంచి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఫ్రెంచి విదేశాంగశాఖవారు తెలిపారు.

ప్రధాని నెహ్రూ 75 వ జన్మదినోత్సవంనాడు కైపూర్‌లో ప్రధాని నెహ్రూను బంగారుతూకతో తూచి ఆ బంగారమంతా జాతీయ రక్షణనిధికి ఇవ్వనున్నారు

## కైరోలో విరాళాల వసూలుకు ఏర్పాట్లు

కైరో, నవంబరు 5

భారత రక్షణనిధికి విరాళాలను వసూలు చేయడానికి కైరోలోని భారత రాయబార కార్యాలయంవారు ఏర్పాట్లు చేస్తున్నారు.

థాయ్‌లాండ్‌లోని భారతీయులు బంగారు నగలూ, డబ్బు లక్షల తికాల్ల (థాయ్‌లాండ్ నాణెం) నిధి వసూలుచేశారని బాంకాక్ వార్త.

## సందడిసడేమయ్యా అంటూన్న పాకిస్తాన్

కరాచీ, నవంబరు 5

చైనాతో సరిహద్దు యుద్ధంలో భారతదేశాన్ని పాకిస్తాన్ బలపరచదు అని పాకిస్తాన్ పునరావాసి, సహజ సంపదలశాఖ మంత్రి భుట్టో నేడిక్కడ తెలిపారు.

"భారతదేశం కాశ్మీర్‌ని పూర్తిగా ఖాళీచేసేంతవరకు దీనినిగురించి చర్చించేదిలేదు"ని ఆయన అన్నారు.

శనివారంనాడు జరిగిన మంత్రివర్గ ప్రత్యేక సమావేశంలో చైనా-భారత సంఘర్షణను గురించి చాల ముఖ్యమైన నిర్ణయాలు జరిగాయని ఆయన తెలిపారు.

పాకిస్తాన్ చైనాతో స్నేహంగా ఉండాలనీ, ఆదేశంతో పాకిస్తాన్‌కి వైరంలేదనీ ఆయన అన్నారు.

## సరిహద్దు తగాదాలో పాకిస్తాన్ వైఖరి

### భారత్‌ను బలపరచబోదని పాక్ మంత్రి

కరాచీ, నవంబరు 5

చైనాతో సరిహద్దు విషయంలో యేర్పడిన తగాదాపై పాకిస్తాన్ భారతదేశాన్ని బలపరచబోదని, పాకిస్తాన్ పునరావాస, సహజసంపదల శాఖామంత్రి జడ్ ఏ. భుట్టో నేడిక్కడ తెలియజేశారు.

భారతదేశం కాశ్మీర్‌ను విడిచి వెళ్ళనిదే, భారతదేశంతో పాకిస్తాన్ ఏ సమస్యనూ చర్చించదని ఆయనచెప్పారు.

కోపమూ చైనా భారతదేశాల సంఘర్షణ ముగియాలని కోరారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"భారత-చైనా ప్రజలు భాత్రృ సమానులైన రెండుగొప్ప ప్రజలు. వివిధ దేశాల ప్రజలమధ్య అవిచ్ఛిన్నమైన శాంతిస్నేహాల కోసం పోరాడటానికి పేరుపడ్డవారు వీరు. అలాంటివారు ఈ సంఘర్షణలో తమ రక్తాన్ని చిందించరాదు"

# భారత్‌కు పశ్చిమ రాజ్యాల ఆయుధ సరఫరా

## అయూబ్ ఖాన్ కంగారు

రావల్పిండి నవంబరు 5

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి భారత దేశానికి అమెరికా, బ్రిటన్ దేశాలు పడిపడిగా పంపుతున్న విస్తారమైన ఆయుధసామగ్రివల చైనా భారత దేశాలమధ్య చెలరేగిన సరిహద్దు ఘర్షణ విస్తృతం కావడమేకాక, దీర్ఘకాలం కొనసాగుతుందని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ ప్రకటించారు అంతేగాక పశ్చిమరాజ్యాలిచ్చే ఆయుధాలను తమపై ప్రయోగించవచ్చునని పాకిస్తాన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు

ప్రస్తుత భారత-చైనా సరిహద్దు రోజులుగా విదేశాంగ, రక్షణశాఖల తగా వల్ల పాకిస్తాన్ భద్రతకు, ఇతర ఉన్నత సలహాదారులతో జరిపిన సమావేశాలతో దాని సంబంధాలకు లోనవల అంతిగం, అయూబ్‌ఖాన్ కలగనున్న ఫలితాలపై గత రెండు నేడు ప్రకటనచేస్తూ పై విషయం వెల్లడించారు

పశ్చిమరాజ్యాలనుండి భారత్‌కు పంపబడుతున్న ఈ ఆయుధాలను భారత్ తమ దేశంపై ప్రయోగించ వచ్చునని, పాకిస్తాన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, భారత ప్రధాని శ్రీ నెహ్రూలు భారత - చైనా సరిహద్దు తగాదాపై ప్రసిద్ధ లేఖలకు త్వరలో తమ అభిప్రాయం తెలుపుతామని ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"మొత్తంమీద చెప్పాలంటే, భారత - చైనా దేశాలమధ్యగల విభేదాలు ఆయుధ సంఘర్షణకు దారితీసేందుకు పాకిస్తాన్ ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు

ఈ పరిస్థితి ఎంతో దుర్దశకరమైన దైనా, మా పొరుగువారు యీ రెండు దేశాలు ఈ వివాదాన్ని శాంతియుతంగానూ, సామరస్య పూర్వకంగానూ పరిష్కారం చేసుకొంటాయని మేము ఆశిస్తున్నాము."

పశ్చిమరాజ్యాలనుండి భారత్‌కు పంపబడుతున్న ఈ ఆయుధాలను భారత్ తమ దేశంపై ప్రయోగించ వచ్చునని, పాకిస్తాన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, భారత ప్రధాని శ్రీ నెహ్రూలు భారత - చైనా సరిహద్దు తగాదాపై ప్రసిద్ధ లేఖలకు త్వరలో తమ అభిప్రాయం తెలుపుతామని ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"మొత్తంమీద చెప్పాలంటే, భారత - చైనా దేశాలమధ్యగల విభేదాలు ఆయుధ సంఘర్షణకు దారితీసేందుకు పాకిస్తాన్ ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు

ఈ పరిస్థితి ఎంతో దుర్దశకరమైనదైనా, మా పొరుగువారు యీ రెండు దేశాలు ఈ వివాదాన్ని శాంతియుతంగానూ, సామరస్య పూర్వకంగానూ పరిష్కారం చేసుకొంటాయని మేము ఆశిస్తున్నాము."

పరిశ్రమల అభివృద్ధికి నేటి సరఫరా ముఖ్యమనీ, విజయవాడలో పుష్కలంగా నీరు లభించే అవకాశం ఉన్నప్పటికీ, మంచినీటికికూడా కరువు ఏర్పడిందనీ, విజయవాడపౌరులు దీనిని సవాలు తీసుకొని మంచినీటి సమస్య పరిష్కారాని పూనుకోవాలన్నారు. ప్రధానమైన యిటువంటి యంత్రాలను తయారు చేస్తున్నందుకు కంపెనీ వారిని అభినందించారు

పారిశ్రామికాభివృద్ధికి మేక్‌మన్ కంపెనీ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ శ్రీయుతులు విజయవాడ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పరమేశ్వరన్, సెంట్రల్ బ్యాంకి ఏజెంటు శ్రీ వెంకటేశ్వరన్, శ్రీ రామకృష్ణారావు, శ్రీ కె యల్ నరసింహారావు గార్లు ప్రసంగించారు.

మేనేజింగ్ డైరెక్టర్, ఇంజినీరు శ్రీ జి వి బలపతిరావు వందన సమర్పణతో సభ ముగిసింది

ఈ ఉత్సవ సభకు పట్టణంలోని అనేక మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

కంపెనీ కార్మికుల తరపున శ్రీ ఆచారి, స్వంతంగా తయారుచేసిన చేతికర్రను శ్రీ కె యల్. రావుకు బహూకరించారు. (వి వి.)

# మహిళలత్యాగనిరతి

హైద్రాబాద్, నవంబరు 5

హైద్రాబాద్‌లోను, ఇతరప్రాంతాల్లోను పలువురు శ్రీమతులు దేశరక్షణ నిధి బంగారాన్ని యిస్తున్నారు

న్యాయవాది శ్రీమతి సీతామహాలక్ష్మి వాల్లు కాసులు, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సతీమణి రాకాసులు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మ 2 బంగారు గాజులు, భరతనాట్యకళాకారుడు శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ సతీమణి రెండు బంగారు ఉంగరాలు, మంత్రిపల్లి జయమ్మ సాదేం రెండు బంగారు గాజులు దేశరక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

రాష్ట్ర కాంగ్రెస్ మహిళాశాఖవారు యింటింటికీ తిరిగి విరాళాలు వసూలు చేయడానికి నిర్ణయించుకున్నారు

# బెంగాలులో జాతీయ వాలంటీర్ల సమీకరణ

కలకత్తా, నవంబరు 6

పశ్చిమ బెంగాలులోని 40 వేల జాతీయ వాలంటీర్లలో 6 వేల మందిని వెంటనే పొరుగుక్షణ కార్యకలాపాలకై సమీకరిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్ నేడు విలేకరులతో

# ప. గోదావరి జిల్లాలో కలరావ్యాధిఉధృతం

## నర్సాపురంలో 43, పెనుగొండ 25, మార్టేరు 7, భీమవరం 10 మంది మరణం

పెనుగొండ, నవంబరు 6

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ గ్రామంలో గత నాలుగు రోజులుగా కలరావ్యాధి వుధృతంగా వ్యాపించి వున్నది. సుమారు 200 మందికి వ్యాధి సోకింది. 25 మంది చనిపోయారు. హెల్త్ డిపార్టుమెంటువారు వ్యాధి నివారణకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. కాని తగినన్ని మందులు లేవు. కోటినుండి పట్టణంలో కాఫీ హోటళ్ళన్నీ మూసివేశారు.

### నర్సాపురంలో

నర్సాపురం, నవంబరు 4

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంలో కలరావ్యాధి ప్రారంభమైయిప్పటికి 12 రోజులైనది. ఇంతవరకు వ్యాధి సోకినవారు 65 గురు మరణించినవారు 43 మంది. పట్టణంలోని కార్మిక పేటలన్నీ వ్యాధికి గురియైనవి.

మున్సిపాల్టీవారు వ్యాధి నివారణకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇందుకోసం ప్రత్యేక వార్డులు వేయబడినవి. మందుల సప్లయి కూడా వుంది. అయితే, ఆస్పత్రికి వచ్చిన కేసులలో 95% నయం కావడం లేదు. ఇందువల్ల ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళమని ఎవ్వరికి చెప్పినా "ఎందుకు బాబూ! అక్కడికి వెడితే మృత్యుగృహంలోకి వెళ్ళినట్లే" అంటున్నారు. ఈ నెల 2 వ తేదీ ఆస్పత్రిలో మరణించిన ఇద్దరిని ఒకే చాపమీద వేసి ఆస్పత్రి వెలుపల రోడ్డు మార్జినులో పెట్టించారు. "కనం లోపలవుంటే రోగులు భయపడుతున్నారు గనుక తీయించి రోడ్డుమీద పెట్టించా"నని డాక్టరు అన్నారు.

ఈ డాక్టరు నర్సాపురం వచ్చి రెండేండ్లు పైనా అయింది. వీరిపట్ల ప్రజలలో చాలా అసంతృప్తి ఉంది.

రేనిసూరి లోగడ పై అధికారులకు మహజరు ఇవ్వబడినది. విచారణలో చాలామంది వచ్చి సాక్ష్యం చెప్పారు. మునిసిపాలిటీవారు డాక్టరు వ్యవహారాలను గూర్చి ఒక కమిటీని వేశారు. హెల్త్ సెలవిత్రగాం యిచ్చారు. ఎన్ని చేసినా యేమీ ప్రయోజనం లేదు.

### యువజనులు కృషి

11 వ వార్డులో పీచుపాలెం యువకులు వీధులన్నీ బాగుచేసి ఫీనాయిలు, సున్నం చల్లారు. మాతుల్లో క్లోరిసెట్ పొడగా కలిపారు.

దండుదిబ్బకు తీసుకువచ్చిన కేసులు రాత్రిపూట లోతుగా గొయ్యితీసి సమాధిచేయలేదు. అంగువల్ల నక్కలు పైకి లాగాయి. వాటిని యువకులు లోతుగా గొయ్యితీసి సమాధిచేశారు.

లక్ష్మణేశ్వరం యువకులు వీధులన్నీ శుభ్రపరిచి ఫీనాయిలు, సున్నం చల్లారు. మందులు యిచ్చి, సేవ చేస్తున్నారు.

### మార్టేరులో

మార్టేరు, నవంబరు 5

తణుకుతాలూకా మార్టేరు, నెగ్గిపూడి, వెలుగుమర్రు గ్రామాలలో కలరావల్ల లోగడ చనిపోయిన ముగ్గురు కాకుండా ఈ నెల 4 వ తేదీన నలుగురు చనిపోయారు. కలరా ఇంజెక్షన్ల సప్లయి లేకపోవటంవల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఆలమూరు గ్రామంలో కలరావల్ల నలుగురు మరణించారు. కుమారు 20 మందికి సోకింది.

### భీమవరంలో

భీమవరం, నవంబరు 5

భీమవరంలో కలరావల్ల 10 మంది మరణించారు. చుట్టుపట గ్రామాలలో కూడా కలరా వ్యాపించింది. యండగండిలో కలరావల్ల ముగ్గురు చనిపోయారు. ఇంకా పట్టణంలో ఇతర చోట్లకుకూడా వ్యాపిస్తోంది. భీమవరంలోని కళాశాల, హైస్కూలు ఈరోజునుండి వారం రోజులవరకు మూసివేయ నిర్ణయించారు.

కలరా మందు అయిపోయింది. హైదరాబాదుకు ఇక్కడినుండి మనిషిని పంపారు. కలరా ఎంతమందికి సోకిందో వివరాలు రావటంలేదు. ప్రయివేటు డాక్టర్లవద్దకూడా వాక్సిన్ లేదు. వ్యాధి నిరోధానికి మందు రోడ్డ ప్రక్కన ఎక్కువగా పిల్లటంలేదు. ఏదో కొన్నిచోట్ల పిల్లుతున్నారు.

# బెంగాల్ ప్రభుత్వానికి చైనా దౌత్య ఉద్యోగుల నివేదన

కలకత్తా, నవంబరు 5

చైనా కు వ్యతిరేకంగా ప్రస్తుతం తమ కార్యాలయం యెదుట జరుపబడుతున్న ప్రదర్శనల వల్ల తమ మామూలు కార్యకలాపాలకు అంతరాయం కలుగుతున్నదని, కలకత్తాలోని చైనా దౌత్య కార్యాలయం ఉద్యోగులిద్దరు నేడు బెంగాల్ ప్రభుత్వ డెప్యూటీ హోం సెక్రటరీని సచివాలయంలో కలుసుకొని నివేదించారు.

హోంమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ పి సేన ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు.

నగరంలోని చైనా దౌత్య కార్యాలయంలో పని సాఫీగా సాగడానికి గాను, ప్రభుత్వం మామూలు పోలీసు రక్షణ యిస్తున్నదని డెప్యూటీ హోం సెక్రటరీ, వారితో చెప్పారు.

## బంగారు, వెండి ధరలు

విజయవాడ, నవంబరు 6

(మధ్యాహ్నం 1 గంట)

| | | |
|---|---|---|
| మేలిమిపుట్లా | 10 గ్రాములు | రు. 109-00 |
| మూడు | 10 గ్రాములు | రు. 109 00 |
| నవరసు | 1 గ్రాములు | రు. 94 00 |
| వెండి | 1 కిలోగ్రాం | రు. 215-00 |
| వెండి | 10 గ్రాములు | రు. 2-25 |


జీవిత బీమాకై
ప్రతిపాదించినప్పుడు
మీకు తక్షణ సేవచేయుటకై
మాకు సహాయ
పడండి

ASP/LICAS 15 TB

మీ జీవితాన్ని బీమా చేయుటకు నిశ్చయించడంతో ఉత్తమ మార్గాన్నే అనుసరించారన్నమాట — ఇదే మీ భావి అవసరాలకు, కుటుంబ భద్రతకు సమకూర్చుతుంది
అయితే ఇంకా ఆలస్యమెందుకు ?

మీ దరఖాస్తుతో కూడా మొదటి ప్రీమియం పూర్తిగా చెల్లించండి

ఇందువల్ల జరిగేది
త్వరగా మీ దరఖాస్తు పరిపూర్తి అగుట
త్వరగా మీ కుటుంబానికి భద్రత చేకూరుట
అంతేగాక
పూర్తి ప్రీమియములతో వచ్చిన ప్రతిపాదనలన్నియు అంగీకరింపబడిన తర్వాత త్వరగా పట్టాలు జారీ చేయుట సాధ్యమగును

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా


# భారతదేశానికి వివిధ దేశాల సానుభూతి

న్యూఢిల్లీ, నవంబరు 4

చైనా దురాక్రమణను ఖండిస్తూ, భారతదేశాన్ని బలపరుస్తూ, వివిధ దేశాధి తులనుండి ప్రధాని నెహ్రూకు సందేశాలందుతున్నాయి. ఇటీవల ప్రధాని ఎంపిన లేఖకు సమాధానంగా వారీ సందేశాలు పంపిస్తున్నారు.

సింహళ ప్రధాని సిరిమావో నెహ్రూకు వ్రాసిన లేఖలో ఇలావుంది.

"సరిహద్దువివాదమై భారత-చైనాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న ఘర్షణనుగూర్చి మీరు పంపిన సందేశాన్ని చదివి నేనెంతో ఆందోళన చెందాను. భారతదేశానికోసం మీకూ ప్రపంచానికి ఇందులకలిగే తీవ్రపరిణామాలను నేను అర్థం చేసుకొన్నాను. నినికి బలం ప్రయోగిస్తామనే బెదిరింపులకు లొంగి భారతదేశం తన గౌరవానికీ, భౌగోళిక సమగ్రతకు హాని కలిగించే దిదీ చేయడానికి అంగీకరించదనే విషయం నాకు అవగతమయింది."

నికరగ్వా అధ్యక్షుడు లూయిస్ సోమోజా తన సందేశంలో ఇలా చెప్పారు.

"చైనా దురాక్రమణ వైఖరికి నేనెంతో చింతిస్తున్నాను. మీరు అనుసరిస్తున్న శాంతి విధానాలకు ఈ వైఖరికి ఎంతో తేడా వుంది. మీ ఈ పరిస్థితిలో అవలంబించిన వైఖరితో నా ప్రభుత్వం ఏకీభవిస్తున్నది."

డచ్చి, గ్రీస్ ప్రధానులూ, పెహామా అధ్యక్షుడు యిదే విధమైన సందేశాలు పంపారు.

# క్యూబా సంక్షోభ పరిష్కారంలో సోవియట్ వైఖరికి ప్రశంస

## బల్గేరియా పార్టీ మహాసభలో ప్రథమ కార్యదర్శి రుసాకోవ్ ప్రసంగం

సోఫియా, నవంబరు 5

"సోవియట్ శాంతికాముక, వాస్తవిక, వెనుకటబాటు విధానం క్యూబా సమస్య విషయంలో సాధించినది శాంతి, సోషలిస్టు శక్తులకు ఒక గొప్ప నైతిక, రాజకీయ విజయమ"ని బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి టుడోర్ ఝివ్కోవ్, పార్టీ ఎనిమిదవ మహాసభలో ప్రారంభోపన్యాసం గావిస్తూ అన్నారు.

మహాసభలో పాల్గొంటున్న ప్రతినిధులూ, సోహోద్ర ప్రతినిధులూ పదకొండు నందలమంది ఈ మాటలకు దీర్ఘకాల హర్షధ్వానాలు చేశారు.

చైనా సోహోద్ర ప్రతినిధివర్గం నాయకుడూ, చైనా కమ్యూనిస్టుపార్టి కేంద్ర కమిటీ సభ్యుడూ అయిన వు హ్సియు యువాన్ మాత్రం చేతులు ముడుచు నిశ్శబ్దంగా కూర్చున్నారు.

ఝివ్కోవ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఈ క్యూబా ప్రతిష్టంభన సందర్భంలో సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ వ్యక్తిగతంగా నిర్వహించిన పాత్రను ప్రశంసించారు.

"అణు, హైడ్రోజన్ యుద్ధం భారి నుండి ప్రపంచం రక్షితమయింది" అని అన్నారు.

"క్యూబాపై తాము దండయాత్ర జరగబోదు అని, మరే దేశం కూడా దండయాత్ర జరపదని అమెరికా పాలకవర్గం ప్రకటించక తప్పింది కాదని ఝివ్కోవ్ తన ప్రసంగంలో అన్నారు.

### శిక్షణా చర్యలు

ఇంతవరకు బల్గేరియా ప్రధానిగా వున్న అంటన్ యుగోవ్‌ని, ఉప ప్రధానిగా ఉన్న జార్జిటన్సాకోవ్‌ని "సోషలిస్టు న్యాయసూత్రాలను భగ్నం చేసినందుకు" కమ్యూనిస్టుపార్టీ పదవులన్నిటినుండీ, ప్రభుత్వ పదవులనుండీ తొలగించామని ఝివ్కోవ్ చేటి సమావేశంలో ప్రకటించారు. మరికొందరు ఆరుగురు పెనికూడా శిక్షణా చర్యలను ప్రకటించారు.

గతంలో పార్టీలో భిన్నాభిప్రాయమూ, అసమ్మతీకమూ, అనుమానము తో నిండిన వాతావరణం అలముకొని వుంది అని ఝివ్కోవ్ తెలిపారు.

ప్రధానిగానూ, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగానూ ఉంటూ ఆరోగ్యకరమైన శిక్షణా చర్యకు గురుఅయి ఆ పదవులను కోల్పోయిన కర్కోవ్, చెర్వెంకోవ్‌ని ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వంనుండి తొలగించారు.

ఇప్పుడు కొత్తగా శిక్షణా చర్యలు తీసుకొన్నవారిలో చైనాలో బల్గేరియా రాయబారిగా వున్న జార్జి కుంబిలియోవ్, తూర్పుజర్మనీలో బల్గేరియా రాయబారిగా ఉన్న దుసీ క్రిస్టోవ్‌లు కూడా ఉన్నారు.

చెర్వెంకోవ్, యుగోవ్‌లు పార్టి విధానానికి వ్యతిరేకవైఖరి నవలంబించి ముఠా కార్యకలాపాలు సాగిస్తూ, పార్టీ పనులకూ, ప్రభుత్వ పనులకూ చాలా చిక్కులు తెచ్చిపెట్టారని, నేటి సమావేశంలో ఝివ్కోవ్ వివరించారు.

"వ్యక్తి పూజా ధోరణి ప్రజను పూర్తిగా నిర్మూలించేందుకు పార్టీ తీసుకున్న చర్యలను చెర్వెంకోవ్ మొండిగా వ్యతిరేకిస్తూ 'విచారణ'ని అన్నారు. ఆయన పార్టీపై దెబ్బ తీయడానికి అదనుకోసం ఎదురు చూస్తూ వచ్చాడని ఝివ్కోవ్ తెలిపారు.

బరరపు అయిన ప్రధాని యుగోవ్ గురించి చెబుతూ, ఈ సంవత్సరం ఏప్రిల్‌లోనూ, ఆ తరవాతా తనపై వచ్చిన విమర్శల నుండి ఆయన గుణపాఠాలేవీ నేర్చుకోలేదని ఝివ్కోవ్ తెలిపారు. చెర్వెంకోవ్‌తో కలిసి, పార్టీ వ్యతిరేక ముఠా కార్యకలాపాల్లో పాల్గొన్నారన్నారు.

సోషలిస్టు న్యాయసూత్రాలకు భంగకరంగా సాగిన పనులనుగురించి పరిశీలన జరిపేందుకూ, ఇకమీద అటువంటివి జరక్కుండా చూసేందుకు తగిన సూచనలను చేయడానికీ, పార్టీ కమిటీ వొకటి దానిని ఏర్పాటు చేస్తున్నామనికూడా ఝివ్కోవ్ తెలిపారు.

## చైనా దురాక్రమణపై విజయవాడ పత్రికా రచయితల, కవుల ఖండన

విజయవాడ, నవంబరు 5

చైనా దురాక్రమణకు తమ నిరసనను తెలియజేసేనూ జాతీయ సమైక్యతకు కృషి చేయగలమని వెలడిస్తూ, విజయవాడలోని 'విశాలాంధ్ర', 'ఆంధ్రప్రభ' 'ఆంధ్రజ్యోతి' పత్రికల సంపాదకులు, ఉపసంపాదకులు, కవులు, రచయితలు సుమారు వందమంది ఒక సంయుక్త ప్రకటన చేశారు.

భారత ప్రభుత్వం దేశరక్షణకు తీసుకొంటున్న చర్యలకు వారు తమ సంపూర్ణమైన అండదండలను అందజేయగలమని అందులో తెలిపారు.

ఈ ప్రకటనలో సంతకం చేసిన వారిలో శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, విద్వాన్ విశ్వం, మహీధర రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ, పురాణం సూర్యప్రకాశరావు, అవసరాల సూర్యారావు, నార్ల వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు, కంభంపాటి సత్యనారాయణ, ఏటుకూరి బలరామమూర్తి, నండూరి రామమోహనరావు తుమ్మల వెంకటరామయ్య, డా॥ కొనుగ్రాజు అప్పారావు, బొందలపాటి శివరామకృష్ణ, గడ్డి లింగయ్య మున్నగు ప్రముఖులు వున్నారు.

# చైనా దురాక్రమణకు అరబ్ పత్రికల ఖండన

కైరో, నవంబర్ 5

భారత-చైనా సరిహద్దు పోరాటంపై ఇప్పటివరకు మౌనంగావున్న కైరో పత్రికలు, నేడు చైనాను 'దురాక్రమణ'దారుగా ప్రకటించాయి.

ప్రముఖ అరబ్ పత్రిక 'అల్ అహ్రమ్' రోజు తన సంపాదకీయంలో, భారతదేశంపై జరిగే పోరాటంలో చైనాని స్పష్టంగా దురాక్రమణ దారని పేర్కొన్నది.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది.

"తనకూ భారతదేశానికీ మధ్య మాక్ మాహన్ రేఖను సరిహద్దు రేఖగా తాను గుర్తించనని చైనా వాదిస్తోంది. నూరు సంవత్సరాలకు పైబడిన చారిత్రిక, భౌగోళిక వాదాలపై ఆధారపడి చైనా ఈ వాదనచేస్తోంది. ఈ మీద చైనా సైనిక దళాలు ముందుకు నడిచి అక్కడ భారతగస్తీ కేంద్రాలను స్వాధీనం చేసుకోవడం సాగించాయి."

భారత-చైనా సరిహద్దు వివాదంపై కైరో వారపత్రిక 'రోజ్ ఎల్ యూసఫ్' నేడు వ్యాఖ్యానిస్తూ, భారతదేశానికి సోవియట్ రష్యా ఆయుధ పరికరాల సహాయాన్ని మానుకోవడంలో అంతర్యమేమిటా? అని ప్రశ్నించింది.

చైనాకూడా ఆయుధ పరికరాల నివ్వడం రష్యా ఎందుకు మానుకోదు? అని యీ పత్రిక అడిగింది.

### డా॥ ఫౌజీతో భారత దౌత్యోద్యోగి సమావేశనలు

కైరోలో భారత దౌత్యోద్యోగి శ్రీయస్ బి రావు నేడు ఈజిప్టు ఆరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి డా॥ మహ్మద్ ఫౌజీతో నేడు సమాలోచనలు జరిపారు.

## సరిహద్దు తగాదా పరిష్కారానికి టాంగన్యీకా సూచన

దారెస్సలామ్, నవంబరు 5

భారత-చైనా సరిహద్దు వివాదం తీవ్రరూపం ధరించినందువల్ల భారత, చైనా ప్రభుత్వాలు రెండూ తమమధ్య గల విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి అధికంగా ప్రయత్నాలుచేయాలని తాము హృదయపూర్వకంగా ఆశిస్తున్నామని, టాంగన్యీకా ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది.

ఇటీవల జరిగిన సరిహద్దు సంఘటనల ఎరిడామాలనూ, యీ ఘటనలపై ఈ రెండు ప్రభుత్వాలు పంపిన సమాచారాలను సూక్ష్మంగానూ, క్రియాత్మకంగానూ పరిశీలించిన మీదట, అక్టోబర్ 20 నాటి కన్నా యీ వివాద పరిస్థితిపై మా ప్రభుత్వం ఇనమిద్ధమైన నిర్ణయానికి రాలేకపోతున్నదని యీ ప్రకటనలో పేర్కొన్నది.

ఏదైనా, చైనా తాను చెప్పేవాదన ప్రకారమే ఈ రెండు దేశాల మధ్యగల సరిహద్దు రేఖను దాటినదని, ప్రశాంతి, భద్రతల పరిరక్షణ దృష్ట్యా చైనా తన దళాలను వెనక్కి బలగాలకు ఉపసంహరించుకోవాలని యీ ప్రకటనలో తెలియజేసింది.

అదేసమయంలో సంప్రతింపులు ఫలప్రదమయ్యేందుకు తగిన వాతావరణం సృష్టించడానికిగాను భారత ప్రభుత్వం, చైనా దళాలు ఉపసంహరించుకొన్న ప్రాంతాలకు తిరిగి ఆక్రమించుకొనడానికి ప్రయత్నించదనీ, ఈ సమస్య పరిష్కారమయ్యేలోగా యీ ప్రాంతాలను తిటస్థంగా లేదా నిస్సైనికి మండలంగా ఉంచడానికి అంగీకరించాలనీ, టాంగన్యీకా ప్రభుత్వం యీ ప్రకటనలో సూచించింది.

## చైనా చర్య అనాగరికమైనదని 'బోర్బా'

బెల్‌గ్రేడ్, నవంబరు 5

మాక్ మాహన్ రేఖను చైనా సేనలు దాటడం అనుమతించదగిన చర్య అని యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'బోర్బా' నేడు ఖండించింది.

సంప్రతింపులు ప్రారంభ దుర్యోగానికి అవకాశం కలిగిస్తూ, చైనా సేనలను ఈ రేఖ వెనుకకు ఉపసంహరించుకోవాలని ఆ పత్రిక సూచించింది.

"వివాద గ్రస్తమైన ఈ రేఖ నిన్న మొన్నటివరకు ఉభయ దేశాలమధ్య సరిహద్దుగా ఉపయోగపడుతూ వచ్చింది. ఆ రేఖను చైనావారుకూడా, తమవరకు తాము ఏమి అనుకున్నప్పటికీ, గౌరవిస్తూనే వచ్చారు.

"సాయుధదర్యద్వారా ఆ రేఖపై అలక్ష్యాన్ని ప్రదర్శించడంతో నే తగాదా ప్రారంభమయింది. ఇది అనుమతించదగినది అని ఆ పత్రిక రాసింది.

## గయానాలో చైనా వ్యతిరేక ప్రదర్శనాలు

జార్జిటౌన్, నవంబరు 5

భారతదేశంపై దురాక్రమణ జరిపినందుకు చైనాను ఖండిస్తూ బ్రిటిష్ గయానా రాజధాని జార్జిటౌన్‌లో నేడు వందలాది ప్రజలు ప్రదర్శనలు జరిపి, భేరి జరిపారు. అమెరికన్లు, చెయ్యు, పోర్చుగీసువారు తదితర యూనిక్ శిక్షణలు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

## భారతదేశం పట్ల సింగపూర్ పార్టీల సానుభూతి

సింగపూర్, నవంబరు 5

సింగపూర్‌లోని రెండు ముఖ్యరాజకీయ పార్టీలు మలయా విద్యార్థి సంస్థ, లిబరల్ సోషలిస్టు పార్టీలు, నేడు భారతదేశంపట్ల పూర్తి సానుభూతిని ప్రకటించాయి. చైనా దురాక్రమణను ప్రతిఘటించడంలో భారతదేశానికి సహకరించ అంగీకరించాలని మలయా ప్రధానిటుంకుఅబ్దుల్ రహ్మాన్‌కు పంపిన విజ్ఞప్తిని ఈ రెండు పార్టీలు బలపరిచాయి.

భీమవరంలో ఇద్దరు కుర్రవాళ్లు పందెం వేసుకున్న రైలు పరుగెత్తిన తరువాత నుండి దూకి ఒక కుర్రవాడు ఈతకొట్టుకొని గట్టుకు చేరుకొన్నాడు. రెండవ కుర్రవాడి జాడ తెలియలేదు. మృతి చెందినట్లుగా భావిస్తున్నారు.

# శ్రీ సంజీవరెడ్డి

(1 వ పేజీ తరువాయి)

చెప్పుతూ, ద్వితీయ ప్రపంచయుద్ధ సమయంలో నిర్బంధంగా యుద్ధ నిధి వసూలు చేసినట్లుగా వసూళ్లు చేయడమన్నారు.

"ప్రతి విద్యార్థికీ స్వచ్ఛందంగా నే ఇవ్వలసి వుంటుంది. దేశానికి ఇంకా డబ్బు అవసరమయితే అదనపు పన్నుల ద్వారా వసూలు చేశాము. ఎందుకంటే, ఇది దేశరక్షణకు సంబంధించిన సమస్య" అని అన్నారు.

భారతదేశంలో వున్న చైనా దేశీయుల సంగతి ఏమిటని ఒక విలేకరి ప్రశ్నించగా, "వారు పోట పోసుకొనడానికి ఏదో వృత్తి చేసుకొంటున్నారు. అదంత పెద్ద సమస్యకాదు" అని అన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలనీ కాలేజీ కార్యక్రమాలు ప్రదర్శనలు జరపడం బలహీనతకు తప్ప తమ బలానికి చిహ్నం కాదని అన్నారు.

### మామూలు పర్యటనలు రద్దు

తాను తన పర్యటనలన్నీ రద్దు చేసుకొంటున్నానని, ప్రజలను దేశరక్షణకు సమీకరించడానికి మాత్రమే పర్యటన చేస్తానని అన్నారు.

### ధరలను అదుపు పెట్టగలమని కేంద్రం విశ్వాసం

ధరలను అదుపులో పెట్టగలదు నే విశ్వాసం కేంద్ర ప్రభుత్వానికి వున్నదనీ, రెండవ ప్రపంచయుద్ధంలాగా ఇప్పుడు వ్యాపారులు తిష్ఠాపవతిక్కరని తాను అభిప్రాయ పడుతున్నానని అన్నారు.

వ్యవసాయోత్పత్తిని హెచ్చించడానికి ఆంధ్రకు ఇప్పటికన్న ఎక్కువ ఎరువు సరఫరా కాగలదని అన్నారు.

### విశాఖపట్నం వరదబాధితులు

విశాఖపట్నంలోని వరద బాధితులకు తక్షణ సహాయం అందజేయడానికి ప్రభుత్వ నిర్ణయించినదన్నారు. ఇంకా కైవెంటనే విశాఖపట్నం వెళ్ళవలసినదిగా రక్షణ మంత్రికి చెప్పానని, ఆయన అక్కడికక్కడే ఈ విషయంలో ఉత్తర్వులో జారీచేయగలరని, అన్నారు.

## మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసు కార్యదర్శి బర్తరఫ్

విశాఖపట్నం, నవంబరు 5

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసు కార్యదర్శిగా ఉన్న శ్రీ కె రామారావు ఆపదవినుండి బర్తరఫ్ చేయబడ్డారని, యూనియన్ కార్యదర్శి శ్రీ కె గురుమూర్తిగారు తెలియజేశారు.

ఆయనింకా ఇలా తెలుపుతున్నారు. విశాఖపట్నం మెడికల్ కాలేజీ బ్రాంచి కార్యదర్శిగా కూడా శ్రీరావు ఆ ఉంటూ బ్రాంచి నిధులను దుర్వినియోగం చేయడంతోపాటుగా, రాష్ట్ర సంఘం కోశాధికారిని మోసం జేసి కొంత డబ్బు పుచ్చుకొని నిరాటంకరశీదులు యిచ్చారు. యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా విచ్ఛిన్నకర చర్యలు కొనసాగినూ అనీతిగా ప్రవర్తిస్తున్నందున, పద్ధతులు మార్చుకోవాలని యూనియన్ హెచ్చరించింది. అయినప్పటికీ యిచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం జేసినందున ఆంధ్ర మెడికల్ కాలేజీ బ్రాంచినాగ ప్రాథమిక సభ్యత్వంతో పాటుగా కార్యదర్శిస్థానంనుండి బర్తరఫ్ చేస్తూ చేసిన తీర్మానాన్ని ప్రదేశ్ సంఘం ఆమోదించింది. ప్రదేశ్ సంఘం ఆఫీసు కార్యదర్శిస్థానంనుండి కూడా బర్తరఫ్ చేయడమైనది."

ఇదే వ్యక్తితో పాటుగా విచ్ఛిన్నకర కార్యకలాపాలలో పాల్గొన్న విశాఖబ్రాంచి సాధారణ సభ్యుడు జయానందరావునుకూడా బర్తరఫ్ చేయడమైనది. యూనియన్ తీసుకున్న ఈ చర్యను అధికారులు, మిత్రులు గమనించాలనీ యూనియన్ కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది.

## జాతీయ బహుమానం పొందిన తిరుపతి హైస్కూలు ఉపాధ్యాయుని సన్మానం

తిరుపతి, నవంబరు 1

తిరుపతి పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి ఎస్ వెంకటనారాయణగారు ఆక్టోబరు 25 న ఢిల్లీలో "ఉపాధ్యాయ జాతీయ బహుమతి"ని పొంది అక్టోబరు 28 న తిరుపతికి వచ్చిన సందర్భంలో పట్టణ పౌరులు, ఉపాధ్యాయులు విద్యార్థులు వారిని పూలదండలతో సన్మానించారు. ఇంకా పలు సంస్థలు వారిని సన్మానించాయి.

ఈ ఏడు జాతీయ బహుమతులు అందుకున్న ఆంధ్ర ఉపాధ్యాయులు ఆరుమంది. అందులో నాలుగు మంది ఉపాధ్యాయులు యిద్దరిలోను శ్రీ వెంకటనారాయణగారు ఒకరు. వీరు నెల్లూరుజిల్లా నందిపాడు వాస్తవ్యులు. వయస్సు 50 సం॥ మించిన కృ 1901లో తిరుపతి పురపాలకోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడుగా వచ్చి ఆ పాఠశాల చాలా వున్నతికి చాల కృషి చేశారు. తాలూకా, జిల్లా, రాష్ట్ర ఉపాధ్యాయసంస్థ (గిల్డు)లలో వీరు అనేక హోదాల్లో పనిచేశారు. (ని వి)


ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు
హేమో-డ్రాక్షో మాల్ట్!

హేమో డ్రాక్ మాల్ట్ శీఘ్రశక్తిని పెంచుటం ఆకలిని వృద్ధిచే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి కాఠిన్యమైన మరియు మాత్రశ్రమైన అలసటను పోగొట్టును. హేమో డ్రాక్ మాల్ట్‌లో శక్తినిచ్చే ఖనిజ లవణములు కలవు. అవి రక్త కణములనైన కనుక నరములు పటుత్వమును ఇస్తాయి. దాని కాంపౌండ్ పదార్థములు వున్న హేమో డ్రాక్ మాల్ట్ మిక్కుల్లో శక్తివంతమగా అతి తండేలా తీయటలో సహకరిస్తుంది.




అలెంబిక్ కంపెనీ



50 రోజు
పద్మశ్రీ వారి
సిరిసంపదలు
దర్శకుడు పి. పుల్లయ్య B.A
నిర్మాత... వి. వెంకటేశ్వర్లు, బి.ఏ
రచన పినిసెట్టి పాటలు ఆత్రేయ శ్రీశ్రీ కొసరాజు సంగీతం M పేబు
కెమెరా మాదవ బులీబులే అర్థ S కృష్ణారావు ఎడిటింగ్ N M శంకర్
ఆంధ్ర, సీడెడ్.. విజయా రిలీజ్ ... నైజాం మైసూర్.. ఈస్టిండియా రిలీజ్
VANAJA


సంపాదకవర్గం మోటూరి హనుమంతరావు (అధ్యక్షుడు), కొత్తగిద్దరాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ కొమర్రాజు లక్ష్మణరావు [illegible]